ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనివెళ్ళి తత్ఫలంగా అనికాదుంకు తగిన విధంగా ఆదేశాలిప్పిస్తానని ఆయన చెప్పారు. వ్యాపారం యథావిధిగా కొనసాగిచవల్సిందిగా కోరారు. ముఖ్య అతిథిగా అంబాజీపేట మండల అధ్యక్షులు శ్రీ పేరి శామేశ్వరరావు పాల్గొన్నారు.

కొబ్బరి కార్మికుల తరపున శ్రీ జగన్ విజయరామగోపాల్ ప్రసంగించారు.

హెడ్గెవార్ శత జయంతి ఉత్సవాలు

హైదరాబాద్, జనవరి 11:

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ (ఆర్.ఎస్.ఎస్) సంస్థాపకులు డాక్టర్ హెడ్గెవార్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఫిబ్రవరి 5: "మారథన్ రోడ్ రేస్" (మారథన్ పరుగు) నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వనవాసీకల్యాణ్ ఆశ్రమ్ కన్వీనర్ శ్రీ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా న్యూఇయర్ కానుకలో జరిగిన సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డైరెక్టర్ అధ్యక్షత వహించారు. "అఖిల భారత ఏకలవ్య క్రీడా కూట్ ప్రకల్ప" సంస్థ అధ్యక్షులు శ్రీ అశోక్‌సాథే ముఖ్య అతిథిగా విచ్చేశారు. న్యూఇయర్ కానుకగా పి. డి. శ్రీ అప్పా కనకంకార్, శ్రీ జైరాజ్ పాల్గొన్నారు.

5 దీపక్ ఎరువుల ప్లాంట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 11: దీపక్ ఫెర్టిలైజర్స్ పెట్రోకెమికల్స్ సంస్థ రు 346 కోట్లవ్యయంతో ప్రారంభిస్తున్న ఐదుకొత్తప్లాంటులు 90-91లో ఉత్పత్తి ప్రారంభిస్తాయని ఆ సంస్థ ప్రధాని శ్రీ కె.కె. కుమార్ వెల్లడించారు.

ఆ సంస్థ రు 190 కోట్ల మేరకు వ్యయంతో జరిపేస్తున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా తెలిపారు. ఈ సంస్థ ప్రధానంగా నత్రజని ఎరువులు ఉత్పత్తి చేస్తుంది. ఈ సంస్థ గత ఏడాది కోట్ల వ్యాపారం చేసిందని రెండేళ్ళుగా దీనిదెబ్బలు ఇస్తున్నదని ఉత్పత్తి అంతా జూన్, ఆర్ సి ఎఫ్ సంస్థలకు సరఫరా అవుతున్నదని శ్రీ కుమార్ వెల్లడించారు. మెథనాల్, అమోనియం నైట్రోఫాస్ఫేట్, డైఅమ్మోనియం నైట్రోఫాస్ఫేట్, నైట్రిక్ యాసిడ్, కాల్షియం క్లోరైడ్, నైట్రిక్ యాసిడ్‌లో డెస్పేటి సిడ్ అమోనియం నైట్రేట్‌లు ఉత్పత్తికి ఐదు ప్లాంటులు తలపెట్టబడ్డాయని వాటికి మంచి గిరాకీ ఉన్నదని కుమార్ చెప్పారు.

సంస్థకు స్వంత గ్రాన్యులైజర్ కలిగిఉండటంలో ఇతర వానితో కంటే ఉత్పత్తి వ్యయం తక్కువ అవుతుందని ఆయన అన్నారు.

నకిలీ మందుల విక్రయం

మిర్యాలగూడ, జనవరి 11:

నాణ్యత లేనివి, నకిలీ మందులు నల్లగొండ జిల్లాలోమిర్యాలగూడ నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతంలో విరివిగా అమ్ముతున్నారని తెలిసింది. ఏది అసలు ఏది నకిలీ అని గుర్తించటానికి వీలు లేని విధంగా ఆకర్షణీయంగా ప్యాకింగ్ చేయబడి ఉన్న అల్లోపతిక్ మందులు, టానిక్‌లు మిర్యాలగూడ, నిడమనూరు, నేరేడుచర్ల హుజూర్‌నగర్, కోదాడ తదితర అయకట్టు ప్రాంత ముఖ్య పట్టణాలలోనే గాక జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కూడ మందుల దుకాణాదారులు అధిక లాభాలు ఆశించి అమ్ముతున్నారని తెలిసింది. హైదరాబాద్‌లో బాబు, బాంబాయి, పోలాపూర్, విజయవాడ వరిసర ప్రాంతాల్లోను నల్లగొండ జిల్లా కేంద్రం, మిర్యాలగూడ పట్టణంలోను తయారవుతున్న నాణ్యత లేని, అసలు మందులను పోలిన నకిలీ మందులను పలు పట్టణాల్లో బోగస్ విక్రయిస్తున్నారని తెలిసింది.

ప్రాణాపాయకర పరిస్థితుల్లో ఉపయోగించవలసిన మందులనైతేనాణ్యత లేనివినకిలీలుమార్కెట్లోఅమ్ముతున్నారని తెలిసింది. ప్రమాదకరమని భావించి ప్రభుత్వం నిషేధించిన ఔషధాలు నాణ్యత లేనివి మార్కెట్లో లేరికగా లభిస్తున్నాయి. దీనికి తోడు జిల్లా మండం, పట్టణ కేంద్రాల్లో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఔషధాల ఉత్పత్తి కంపెనీలు తయారు చేస్తున్న నాణ్యత లేని నాసిరకం మందులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి.

నాణ్యత లేని నాసిరకం మందులు మార్కెట్లో విరివిగా లభించడానికి కారణం ముఖ్యంగా డాక్టర్లనే నిర్దేశించగా చెప్పవచ్చు. తక్కువగాలభిస్తున్న వెలుస్తున్న ప్రలుపేట్ ఆసుపత్రిలోను పిడుట అనేక మందుల దుకాణాలు వెలుస్తున్నాయి, పోటీ దుకాణాలుఏర్పడటంతో డాక్టర్లకు గుడ్‌విల్‌గా సంవత్సరానికి 50వేం నుండి లక్షరూపాయం వరకు అశచూపెట్టి తమ దుకాణానికి డాక్టర్ వ్రాసే మందులు రోగికానే విధంగా వత్తిడి మూలంగా, అసలు మందుల కంటే నకిలీమందులు సగం ధరకంటే తక్కువ ధరకు లభించే మందుల దుకాణాల యజమానులు అమ్ముతున్నారని తెలిసింది.

ప్రముఖ ఔషధాల ఉత్పత్తి చేసే



ఔషధాలను ఏ మాత్రం తేడా లేని విధంగా ప్యాకింగ్‌లో దర్శనమిచ్చే నకిలీ మందులు విచ్చలవిడిగా దుకాణాదారులు ఏ మాత్రం గుర్తించలేని విధంగా ఉంటాయి. ఆయకట్టు ప్రాంతంలో పడుపుగా దాని సంఖ్య అధికమవుతూ, అల్యాలో కొంత పడుపుగా వైద్యులు అందులో ఏవి అసలు, ఏవి నకిలీ అనే భేదం గమనించలేని వారు కూడ మోసపోయే విధంగానంలో ఆకర్షణీయంగా ఉన్న అల్లోపతిక్ టానిక్‌లు ఇంజక్షన్‌లు మరు వర్తక వ్యాపారులు విరివిగా అమ్ముతున్నారు. ఈ ట్రాన్స్‌మీటర్ కుతుబ్‌మినార్ కంటే మూడింతలు ఎత్తులో వుంది. దీని నిర్మాణానికి రు. 6 కోట్లు ఖర్చయింది. ప్రధాన ఛానల్ తన శక్తిని 68 కి.మీల మేరకు, 90 కి.మీ.లకు పెంచుకొంది. ఈ ఏడాదిలోనే టీ.వీ. టవర్‌ల సంఖ్య 224నుండి 284కు పెరిగింది.

1988 మే నుండి ఆకాశవాణి జాతీయ ఛానల్ ఏర్పాటు చేసుకోవడం భారతదేశంలో ఆకాశవాణి చరిత్రలో ఒక మైలురాయిగానిల్చి పోయింది. దేశంలోని నాలుగు ప్రధాన పట్టణాల్లోని ఆకాశవాణిలోని ఫ్రీక్వెన్సీమధ్యలేవన్ కేంద్రాలు స్టీరియో బ్రాడ్‌కాస్టింగ్ పనికి శ్రీకారం చుట్టాయి. సిడ్నీ, మైనిపిస్, మలేషియాల్లో మన రేడియో, టీ.వీ.లు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకు వచ్చాయి.

1986,87 కన్నా తలసరి చిత్రాల నిర్మాణం 1988లో ఎక్కువగా జరిగింది. 1988 నవంబర్ చివరి నాటికి 673 తలసరి చిత్రాలు నిర్మాణంకాగా 2,468 తక్కువ నిడివిగల చిత్రాల నిర్మాణం కూడా జరిగింది. అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పోటీలు నిర్వహించే పద్ధతికి స్వస్తి చెబుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 1988 జులై 1 నుండి జాతీయ చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ ప్రసార మంత్రిత్వ శాఖకు అనుబంధంగా మారింది. తక్కువ నిడివిగల చలనచిత్రాలకు వేడుగా 1989 డిసెంబర్‌లో చలనచిత్రోత్సవాన్ని జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారువారి కార్యాలయం, భీమవరం.

నోటీసు

దొంతి నంబ్యు. 446/88 బి, తేది: 6-1-89

రాయుడుపుడు విశాల సహకార పరపతి సంఘము లిమిటెడ్ నెం. 1877 రజ్జు.జి. రాయుడుపుడు, పశ్చిమ గోదావరిజిల్లాలోనేర్పుమేసేటుగా పనిచేసిన, శ్రీ కె.వి.సూర్యనారాయణరాజు, సంఘ నిధుల దుర్వినియోగమునకు పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టం 7 ఆఫ్ 1964, విభాగము 52క్రింద తగిలో కనుగొనబడినది. సదరు నిషేధకను రద్దు విధముగా పరిశీలించనిమీద యీ క్రింది మొత్తములు అనగా నోటీసు ఒకటి:

(1) రూ. 15,052/- ఎడవుల స్టాకుల తడగులు - వ్యక్తిగతముగా దార్యర.

నోటీసు రెండు :

(2) రూ. 52,650-64 పైసలు పుడగు మందుల తడగులు - మరియు కొబ్బరుగా ఎరువులు అమ్మకములు జమ చేయని మొత్తము రూ. 3,630-00, నోటీసు రెండు దాఖలా కె. వి. సూర్యనారాయణరాజుతో పాటు శ్రీ వి. కాశీవిశ్వేశ్వరరావు మాజీ సేల్స్‌మెన్‌తో కలసి సమిష్టిగాను మరియు విడివిడిగాను దార్యర నిర్వహించుటకు ప్రతిపాదించి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము విభాగము 60 (1) క్రింద నోటీసు యీ కార్యాలయపు దొంతి నెం.446/88బి తేది. 26-11-88లో జారీచేయడమైనది. సదరు నోటీసు శ్రీ కె. వి. సూర్యనారాయణ రాజుగారికి సంపు విడునామాకు పంపగా అమలు జరుగక.

"Left without instructions - whereabouts not known. Hence returned to sender"

అను పోస్టల్ ఎండార్సుమెంటుతో తిరిగి వచ్చినది, కావున శ్రీ కె. వి. సూర్యనారాయణరాజు సదరు నోటీసుమను యీ కార్యాలయపు పని రోజులలో పని వేళలందు పోస్టై పొందవచ్చును. యీ విషయములో సదరు ఆసామి వ్యక్తిగత విచారణ తేది 31-1-89 సంగళవారం ఉదయం 11-00 గంటలకు డివిజనల్ కో-ఆపరేటివ్ కార్యాలయము, భీమవరంనందు యీ విగత సంతకముదాకునిచే జరుపబడును. మీ విన్నపములు / అభ్యంతరములు సదరు తేదీలోగా తెలుపుకో వచ్చును. లేనిఎడల మీ పరోక్షమునందు అభ్యంతరములు సంపు రికార్డులననుసరించి మీమీద్కు దార్యత జరాడు చేయబడునని గ్రహింపవలెను. ఇది చివరి అవకాశము ఏ విధమైన వాయిదా యీయబడదు.

(సం) యమ్. బాబూరావు,

డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్, భీమవరం.

శ్రీ కె. వి. సూర్యనారాయణరాజు, సేల్స్ మేనేజరు,
రాయుడుపుడు-విశాల సహకార పరపతి సంఘము లిమిటెడ్,
నెం. 1877 / రజ్జు. జి. రాయుడుపుడు,
పిరదాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

ముఖ్యమంత్రి రాజీనామాకై ఏకగ్రీవంగా తీర్మానం

ఆదోని, జనవరి 11:

విజయవాడ కాంగ్రెస్(ఐ) నాయకుడు యం.యల్.ఏ శ్రీ వంగవీటి మోహనరంగా హత్యను విరసిస్తూ రంగా కుటుంబ సభ్యులకి సంతాపం వ్యక్తంచేస్తూ ఆదోని మండల బలిజ, తెలగ, కాపు సంఘం తీర్మానించింది, హత్యకి ఆతర్వాత జరిగిన హింసాత్మక సంఘటనలకి నైతిక బాధ్యతవహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని సంఘ కార్యదర్శి శ్రీ బి. రామస్వామి తెలిపారు. (కం)

ఆలంపూర్‌లో బి.జె.పి. ఉనికి భరించలేం

మహబూబ్‌నగర్, జనవరి 11:

అలంపూర్ భారతీయ జనతాపార్టీ ఉనికిని తమ పార్టీ కార్యకర్తలు సహించరని తెలుగుదేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గంగరాజ్ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీనారాయణరెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు. ఎన్నికల విషయమై ఎటువంటి స్థిర నిర్ణయాలు జరగనిచో అపాయిట్లో సహకరించలేమని బి.జె.పి. నాయకుడు శ్రీవెంకయ్యనాయుడుచేసిన ప్రకటనలపై ధ్వజమెత్తారు. యీ సమావేశంలో రాష్ట్ర జోనింగ్ చైర్మన్ వైస్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం కార్యదర్శి అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి జిల్లా శ్రీజైపాల్‌యాదవ్, అలంపూర్ పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఆంజనేయులు, ఇటిక్యాల పంచాయతీ అధ్యక్షులు శ్రీకేశవ్ వడ్డెపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనిరంజన్‌గౌడు, క్యాతూర్ సర్పంచ్ శ్రీసుధాకరరెడ్డి పాల్గొన్నారు.

గుడి దోపిడీ: ఇద్దరి హత్య

బెంగుళూరు జనవరి 11: కర్నాటకలోని మీ జిల్లాలోని బొగ్గుల్లుఘాట్‌లో ఒక దేవస్థానంకు చెందిన ఇద్దరు వృద్ధులను ఒక కోపిడీదొంగలు దుర్మార్గ హత్యచేసి వెయ్యిరూపాయలు విలువగల పెండి ఆభరణాలను తీసుకుపోయారు.

నిద్రపోయున్నారు ఇద్దరు గుడిబండుడు గుసగుసలు విని నిద్రలేచారు. కొంగుముఖా వెంటనే వారిపై కత్తులతో దండ రాళ్ళతో దాడిచేశారు.

రెండుపర్గాలకు ఘర్షణ : 40మందికి గాయాలు

ఇక్కడ కన్నడ అనుకూలురు జరిపే వరలో దుండగులు రాళ్ళుదుర్వటంఘర్షణ జరగటంతో 40మంది గాయపడ్డారు.

పోలీసులు లాఠీఛార్జిచేసి గుంపులను చెల్లాచెదురు చేశారు

ముఖ్యమంత్రి రాజీనామాకై ఏకగ్రీవంగా తీర్మానం

ఆదోని, జనవరి 11:

విజయవాడ కాంగ్రెస్(ఐ) నాయకుడు యం.యల్.ఏ శ్రీ వంగవీటి మోహనరంగా హత్యను విరసిస్తూ రంగా కుటుంబ సభ్యులకి సంతాపం వ్యక్తంచేస్తూ ఆదోని మండల బలిజ, తెలగ, కాపు సంఘం తీర్మానించింది, హత్యకి ఆతర్వాత జరిగిన హింసాత్మక సంఘటనలకి నైతిక బాధ్యతవహిస

ఆంధ్రపత్రిక
శివలింకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972

అమెరికా అత్యాచారం

అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ తన ఎనిమిదేళ్ల పదవీ కాలంలో అంతర్జాతీయరాజకీయాలలో నిసలైన పెత్తందారు పాత్ర నిర్వహించారు. తమకు అనుగి మసుగి ఉండని చిన్న దేశాలపై హుంకరించడం, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పెడ చెవిని పెట్టి మొండిగా వ్యవహరించడం ఆయన ప్రత్యేక లక్షణాలు. పొరుగునున్న నికారాగువా మీద ఆయన చూపించిన ప్రతాపం ఎల్లరకూ ఎరుకే. ఇక లిబియా విషయంలో అమెరికా రీగన్ హయాంలో వ్యవహరిస్తున్న తీరు గురించి ప్రత్యేకించి చెప్పుకోనక్కరలేదు. లిబియా అధినేత కల్నల్ గడాఫీ పేరు చెబితే ప్రెసిడెంట్ రీగన్ ఒంటి కాలు మీద లేస్తాడు. లిబియా ప్రజల సార్వభౌమాధికారాన్ని రీగన్ ఎంతగా కాలరాస్తున్నాడో మొన్నటి సంఘటన మరొకసారి రుజువు చేసింది. మధ్యధరా సముద్రంలో పసీ పాటా లేకుండా తిరుగుతున్న ముప్పై పైచిలుకు అమెరికన్ యుద్ధ నౌకలు "శిక్షణ" పూర్తి చేసుకొని స్వదేశానికి తిరుగు ముఖం పట్టే ముందు లిబియాను ఒక చూపు చూసి రావాలని ప్రెసిడెంట్ రీగన్ ఆదేశించి ఉంటారు. అందుకేనేమో, మొన్న నాల్గవ తేదీనాడు లిబియాకు చెందిన రెండు జెట్ విమానాలను అమెరికన్ ఎఫ్-14 యుద్ధ విమానాలు మధ్యధరా సముద్ర గగనాల నుంచి కూల్చివేశాయి.

మధ్యధరా సముద్రంలో సంచరిస్తున్న అమెరికన్ విమాన వాహక నౌకలోని ఎఫ్-14 విమానాలు రెండూ రెక్కలల్లార్చుకొంటూ గగన విహారం చేస్తూ ఉండగా లిబియాకు చెందిన రెండు జెట్ విమానాలు వాటిపై దాడికి సిద్ధమై కవ్వింపు చర్యలు ప్రారంభించాయని అమెరికా విమానాలు లిబియన్ జెట్‌లను తప్పించుకొని తమ దారిలో తాము పోవడానికి ఎంత ప్రయత్నించినా లిబియన్ జెట్‌లు కవ్వింపు చర్యలు మానలేదని, దానితో గత్యంతరం లేక అమెరికన్ యుద్ధ విమానాలు క్షిపణులు ప్రయోగించి ఆ రెండు విమానాలను కూల్చివేశాయని అమెరికా ప్రపంచానికి ఇచ్చిన సంజాయిషీ పెద్ద జోకుగా మాత్రమే కనిపిస్తున్నది.

అమెరికా యుద్ధ విమానాలు జరిపిన ఈ దాడి తమ 'సముద్ర జలాల' పైనే జరిగిందని లిబియా చెబుతున్నది. కాదు, కాదు తమ యుద్ధ నౌక అంతర్జాతీయ జలాల్లో ఉన్నప్పుడు అంతర్జాతీయ గగనాలలోనే ఈ సంఘటన జరిగిందని అమెరికా చెబుతున్నది. సముద్ర జల పరిధులకు సంబంధించి కూడా అమెరికా లిబియాల మధ్య బేదాభిప్రాయాలు ఉన్నాయి. లిబియా దేశం నుంచి 12 మైళ్ళ దూరం వరకూ గల సముద్ర జలాలనే లిబియాకు చెందిన సముద్ర జలాలుగా అమెరికా పరిగణిస్తున్నది: అయితే అందుకు భిన్నంగా లిబియా తమ దేశం నుంచి సముద్ర జలాల్లోకి రెండు హద్దులు నిర్ణయించి, ఆ హద్దులలో వల తమ వైపు ఉన్న సముద్ర ప్రాంతం తమ సముద్ర జలాలుగా పరిగణించవలసి ఉంటుందని ప్రకటించింది. అందు చేత మొన్న నాల్గవ తేదీ నాటి అమెరికా విమానాల దాడి సంఘటన లిబియా హద్దులలో జరిగిందో అంతర్జాతీయ జలాల మీదనే జరిగిందో నిర్ధారించడం కష్టం. అది అనవసరం కూడా.

1986లో అమెరికన్ జెట్ విమానాలు లిబియా రాజధాని ట్రిపోలీ నగరంపై బాంబుదాడి జరిపిన ధురహంకార చర్యను ప్రపంచం ఇంకా మరచిపోలేదు. ఆ దాడి కల్నల్ గడాఫీకి వ్యక్తిగతంగా కష్ట, నష్టాలు కలిగించింది.

కల్నల్ గడాఫీ పెచ్చుకుక్క వంటివాడని, ప్రపంచానికి చేటుకలిగించే తత్వంకలవాడని ప్రెసిడెంట్ రీగన్ నమ్మకం. ట్రిపోలీ నగరానికి ఎనభై కిలోమీటర్ల దూరంలో లిబియా ఒక రసాయనిక కర్మాగారం నెలకొల్పిందని అందులో మానవ విధ్వంసానికి ఉపయోగించే అతి ప్రమాదకరమైన రసాయనిక ఆయుధాలు, విషవాయువులు తయారవుతున్నాయని "విశ్వహితము"కోరి ఆ ఫ్యాక్టరీని నేలమట్టం చేయవలసిన బాధ్యత తమకు కలదని ప్రెసిడెంట్ రీగన్ ఆమధ్య ప్రకటించి ఉన్నారు. అమెరికా ఏ క్షణాన అయినా లిబియాపైమరో దాడి జరుపుతుందని అప్పటినుంచి ఊహించడం జరుగుతున్నది. మొన్న లిబియా జెట్‌విమానాలను కూల్చివేసిన సంఘటన అటువంటి దాడిలో భాగమేనని భావించవచ్చు. అమెరికాచేసిన దాడికి రెచ్చిపోయి గడాఫీ మరిన్ని యుద్ధ విమానాలను పంపించిఉంటే ఈసరికి లిబియా నేలమట్టమైఉండేదే. అమెరికాతో తలపడడం ఆత్మ వినాశకరమని గ్రహించే గడాఫీ రెచ్చిపోకుండా తనను తాను నిగ్రహించుకున్నాడు. ప్రెసిడెంట్ రీగన్ పేర్కొన్నట్టు గడాఫీ ఉన్మాదిగానీ, పెచ్చువారుగానీ కాదని మంచి చెడుల విచక్షణగలవాడని అర్థంకావడంలేదా? ఎదుటివాడి అమిత బలాన్నిగురించి తెలిసినవారెవరూ అనవసరంగా కయ్యానికి కాలుదువ్వరు. అమెరికా గురించి అందునా ప్రెసిడెంట్ రీగన్ గురించి తెలిసి ఆయన తడాఖా చవిచూసిన గడాఫీ తమ జెట్ విమానాలను అమెరికా యుద్ధనౌకల మీదికి పంపించారంటే నమ్మలేము.

ఒకవేళ గడాఫీ ప్రపంచ వినాశానికి హేతువు కాగల రసాయనిక ఆయుధాలను తయారుచేస్తూ ఉంటే అతడిచేత ఆ పనిమానిపించడానికి దౌత్యపరమైన మార్గంలో ప్రయత్నాలు జరపవచ్చు. అప్పటికీ దారికి రాకపోతే ప్రపంచ సమాజం నుంచి లిబియాను వెలివేయవచ్చు. అంతేగాని ప్రపంచంతరపున పోలీసు అధికారి పాత్రవహించి లిబియాపై దాడులు జరిపే అధికారం అమెరికాకు ఎవరయిచ్చారు? జాతి వివక్షను వదులుకోవలసిందని ఆఫ్రికన్లను వేధించి హింసించే ధోరణి మానుకోమని ప్రపంచమంతా గొంతుచించుకొని విజ్ఞప్తిచేస్తున్నా వినిపించుకోకుండా జాత్యహంకారపూరిత విధానాలను అవలంబిస్తున్న దక్షిణాఫ్రికా పైగాని, ఒరుల భూభాగాన్ని ఆక్రమించుకొని ఒక జాతి జాతినే నిర్వాసితగా చేసిన ఇజ్రాయిల్‌పైగాని అమెరికా ఆంక్షలు దాడులు జరిపితే బాగుంటుంది.

విశ్వమత ప్రవక్త వివేకానందుడు

[12-1-89 స్వామివివేకానంద 126వ జయంతి సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం-సం]

1863 సంవత్సరం జనవరి 12వతేదీన కలకత్తా నగరమున జన్మించిన శ్రీస్వామి వివేకానందుడు బాల్యంలో తన తల్లిదండ్రులు పేర్చుకున్న "అరేబియన్ నైట్స్" కథలచేత ఎంతో ప్రభావితుడైనాడు. చిన్న తనంలో "నరేన్" అనిపిలువబడిన ఈయనకు బాల్యం నందే వేదాంతము, తత్త్వశాస్త్రము లభ్యమవుటవలన "వివేకానందుడు" అనేపేరు స్థిరపడినది. వైపరీత్య వ్యక్తిత్వము, ప్రాంచి విప్లవం ఈయనను బాగా ప్రభావితం చేశాయి- అదున 1894వసంవత్సరంలో అమెరికాలో ఒక సభలో ప్రసంగిస్తూ దారియ శ్రీలమొక్కసుగుణ గణములనువివరించేసందర్భంలోతనతల్లియొక్కసత్ప్రవర్తనఅమె ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన రీతును తానియాడాడు.

మతము గురించి జె.ఎస్.మిల్ వ్రాసిన అనేక రచనలు వివేకానందుని అమితంగా ఆకర్షించాయి. 1893వసం॥ అమెరికాలో "షికాగో" మహానగరంలో జరిగిన "విశ్వమత" మహాసభలకు మనదేశం నుండి హిందూమత ప్రతినిధిగా వివేకానందుడు పాల్గొన్నాడు. అక్కడ "మతము" గురించి ఎన్నోవిషయాలు అనర్గళంగా ప్రసంగించి వివిధ దేశాలనుండి వచ్చిన వివిధ మతములకు చెందిన ప్రతినిధులను ఆశ్చర్యపరచినాడు.

అనాదిగా లోకములో సనాతన ధర్మము అత్యుత్తమమైన ధర్మమని, అదే సర్వదేశాలలోని సత్య ధర్మమని వివేకానందుని అభిప్రాయము. నదులు వివిధ ప్రాంతాలలో ప్రవహించినప్పటికీ, అంతిమ లక్ష్యం సాగర సంగమమే! అట్లే వివిధ మతాలు వివిధ రకాలైన ఆరాధన విధానాలు అవలంబించి నప్పటికీ అన్ని మతాల లక్ష్యం మోక్ష ప్రాప్తియే! కాబట్టి ఏ మతము స్వీకరించినప్పటికీ అది భగవదారాధనకు ఉపకరిస్తుందని వివేకానందుని భావన. సనాతన ధర్మమే విశ్వమానవ మతము, విశ్వమత మహాసభకు విచ్చేసిన వివిధ దేశాలవారు తమ తమ మతాల గురించి ప్రసంగించగా ఒక్క వివేకానందుడు మాత్రం సిద్ధాంతరీత్యా మతాలు భిన్నమైనప్పటికీ సారాంశం మాత్రం ఒక్కటేనని "విశ్వమతము" గురించి ప్రసంగించి ఎల్లరను అరకట్టుకొన్నాడు.

వివేకానందుని దృష్టిలో ఆరాధనము త్యాగము పవిత్రత అనేవి యీ విశ్వమతం యొక్క సూత్రాలు శాంతి, సహనము, సహకారము అనే ముఖ్య ఆశయాల సాధనకోసం ప్రతిమతము కృషి చేయాలి. ఏఒక్క మతానికి కూడ ప్రత్యేకమైన హక్కులుంచని ప్రతిపత్తికి తనకు నమ్మకం ఉన్న మతాన్ని స్వీకరించి ఆచరించవచ్చును, కాని ఇతరమతాలపై పగ ద్వేషం పెంచుకోరాదని మతసహనం ప్రతిమతము పాటించాలని వివేకానందుడు ప్రపంచమునకుసందేశం అందించెను మతాచార్యులు- వివేకానందుడని కొనియాడారు.

మతం అనేది వ్యక్తి హృదయం నుండి రావాలే గాని, హింస, స్వార్థాలతో వ్యాప్తి చెందిన మతం నశించక తప్పదని వివేకానందుడు తెలిపాడు. దుర్మార్గుడిని పంచి మనిషి గాను, మనిషిని దేవుని గాను తీర్చిదిద్దే శక్తి మతానికుంది, ఏవ్యక్తి పుట్టుకలో ఒక ప్రత్యేక మతానికి చెందినవాడు కాదని అందువలన తనయిష్టము వచ్చిన మతమును స్వీకరించవచ్చునని ఆయనవ్యక్తం చేశాడు. వ్యక్తిలో ఇతరులపట్ల ప్రేమ- సమానత్వంమానవత్వం రగ్గించి, నిస్వార్థమైన స్నేహభావాన్ని ఆలోచించేసే ఏమతం అయినా నుంచిదే కానీ యీనాడు మతం విద్రోహ చర్యలను రేకెత్తించడం ఒకమతం వేరొకమతాన్ని అవిశ్వాసీయ మతాచార్యులు- వివేకానందుడని కొనియాడారు.

మతం అనేది వ్యక్తి హృదయం నుండి రావాలే గాని, హింస, స్వార్థాలతో వ్యాప్తి చెందిన మతం నశించక తప్పదని వివేకానందుడు తెలిపాడు. దుర్మార్గుడిని పంచి మనిషి గాను, మనిషిని దేవుని గాను తీర్చిదిద్దే శక్తి మతానికుంది, ఏవ్యక్తి పుట్టుకలో ఒక ప్రత్యేక మతానికి చెందినవాడు కాదని అందువలన తనయిష్టము వచ్చిన మతమును స్వీకరించవచ్చునని ఆయనవ్యక్తం చేశాడు. వ్యక్తిలో ఇతరులపట్ల ప్రేమ- సమానత్వంమానవత్వం రగ్గించి, నిస్వార్థమైన స్నేహభావాన్ని ఆలోచించేసే ఏమతం అయినా నుంచిదే కానీ యీనాడు మతం విద్రోహ చర్యలను రేకెత్తించడం ఒకమతం వేరొకమతాన్ని దుయ్యబట్టడం విదారకరం భగవంతుడు మనకు నమ్మిన ప్రతి మతంలోనూ ఉంటాడు. కాబట్టి అన్ని మతాల అంతిమ లక్ష్యం దైవాన్ని గుర్తించి మోక్షం పొందటమే పవిత్రత అన్నిమతాలకు అతిమతమేనని స్వామివొక్కచెప్పాయి పేరాంతంఅనేదిప్రపంచంలో నే అతిప్రాచీనమైన మతముఅయినప్పటికీఅది ఒకమతంగా గుర్తింపబడలేదని వివేకానందుడు విచారం వ్యక్తం చేశాడు. ఒక మత సిద్ధాంతం కోసం అర్థత్యాగం చేసినవుడే పరమైన మత స్వీకారతత్వం అవుతుందని ఆయన ప్రవచించాడు. ఆయన చేసిన మత బోధనంస్తో అన్ని మతాలవారికి ఆమోదయోగ్యంగా ఉండటంతో ఆయన కు సర్వ మతాలు బ్రహ్మరథం పట్టినవి. ఆయన ప్రవచించిన శుద్ధ సూత్రాంకు పాశ్చాత్యులు ఉండ డమే ఆయనకు లభించిన ఘనమైన ఆదరణకు మూల కారణము.

న్యూయార్క్ క్రిటిక్, న్యూయార్క్ హెరాల్డ్ ఈవెనింగ్ ట్రాన్స్‌పోర్ట్, బోస్టన్‌వంటి ప్రముఖ పత్రికలు వివేకానందుని ఉపన్యాసములపై ప్రత్యేక వ్యాసములుకూడ ప్రచురించినవట! క్రైస్తవదేశమైన అమెరికాలో ఎలా "విశ్వమతం" గురించి ప్రసంగించి ప్రముఖులందు పైశంఆకట్టుకోవటం ఆయనకు గల మత విజ్ఞానమునకు, గంభీర వాక్చాతుర్యమునకు నిదర్శనము. ప్రాచ్యదేశముల స్వమతహంకారాన్ని అణచివేసి విశ్వమతసిద్ధాంతమును ఆచరించవలయునే పరమావధిగా వివేకానందుడు నిరంతర కృషిచేశాడు. నికాలమైన ఆయనహృదయం సర్వమతాలకు ఆలయం.

వివేకానందుడు ఏమి ప్రవచించాడో మరో వివేకానందుడు ఉంటే గ్రహించ గలిగేవారమనుటన సందేహము. "ఈ శరీరమైనదేమి? జనులకు 1500 సంవత్సరముల పర్యంతము ఆదరణ యోగ్యమైన సందేశమొసంగినది" అని వ్యక్తముగా వివేకానందుడే ఆయన చరమదశలో ఒక సందర్భంలో పేర్కొన్నాడు.

భారతమాత పుత్రులందరు కులమతాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలని శ్రీ వివేకానందుడు ప్రబోధించెను. భరత భూమి మనమహోన్నత స్వర్గమని భరతమాత శ్రేయస్సే మన అంతిమఆశయం కావాలని పేర్కొన్న వివేకానందుడు 1902వ సంవత్సరము జులై 4వ తేదీన తన అవతారమును పరిసమాప్తము చేశాడు. కేవలము 39 సంవత్సరములే జీవించినప్పటికీ అపారమైన విజ్ఞాన సాగరమును మథించి, పరిపూర్ణముగా ఆకళింపు చేసుకొన్న సంపూర్ణ వ్యక్తిత్వము గల్గిన దీమంతుడు శ్రీ వివేకానందుడు. ఆదిశంకరాచార్యుడు వివిధ జాతీయుల హృదయాలలోనికి ఆజరామరమైన కీర్తిశిఖరాలను అధిరోహించినందున నిజంగా కీర్తి శేషుడే! "నాస్తి శేషాం యశః కాయే జరామరణ జాంభయమ్!"

— దీవి అనంత శేష శయన్

కవిగాని కవి

నా కవిత్వం చెప్పడం అన్నది ఒక అద్భుతమైన విషయం అని, కవి అన్నవాడు కారణజన్ముడనీ-నాకొక గట్టి నమ్మకం. అందుకే-కవి అన్నవాణ్ణి కలుసుకొంటేచాలు -ఇదొక విధమైన థ్రిల్ పీలవుతుంటాను!

ఆ మధ్యబడారమ్మట నడుస్తూంటే-ఒక కొట్టుముందు "కవిరాజు-నిత్యానందం" అన్న బోర్డు కనపడటంతో- నేను వెళ్ళ అనందం అంతా ఇంతాకాదు: ఇన్నాళ్ళకి కవీశ్వరుణ్ణొకణ్ణి కలుసుకోగలుగుతున్నాను కదా అని సంబరపడిపోతూ మెట్లెక్కి కొట్లోకివెళ్ళాను, ఒక ముసలాయన నుదుటిన కుంకుమ పొడుగాటిగెడ్డం-మెదలో రుద్రాక్షలు- సుమిత్రంగాఆనే కళ్ళలో కుర్చీలో హుందాగా కూచున్నాడు ఎదురుగా వున్న టేబిల్‌మీద ఆయన వ్రాసిన కావ్యాలనుకొంటాను - దైవదుచేసిన వస్తువులు చక్కగా అమర్చిఉన్నాయి. కవీశ్వరుడంటే ఇలా ఉండాలనుకొంటూ- వినయపూర్వకంగా వారికి నమస్కరించి- "కవిరాజు నిత్యానందగారు తమరేనా:" అన్నాను, ఆయన నాకేసి

సాదరంగాచూసి "అవును, నేనే-కూచోండి" అన్నాడు.

"హమ్మయ్య!"అనుకొంటూఆయన తెరుచుగా వున్న కుర్చీలో కూచున్ని-ఆయనకేసి ఆర్ద్రంగా చూశాను.

"మీరెందు కోసం వర్సాలో నాకు తెలుసు" అన్నారాయన, "తెలుసున్న మాట! ఎంతటి సునిశితమైనమేధస్సు!" అనుకొన్నాను.

"మీ వంటి మహాసుధావుల్ని కలుసుకోటం కోసమే నేనిన్నాళ్ళూ ప్రయత్నిస్తున్నాను. ఇహ నా బాధ తీరినట్టే!" అన్నాను.

మీ కళ్ళలోకి చూస్తేనే మీరు పడే బాధ నా కర్థమయింది."

"అర్థమయిందన్నమాట! అయితే నా జన్మ ధన్యమయినట్టే!" అన్నాను చిరునవ్వు నవ్వుతూ.

ఆయన నాకేసి సునిశితంగా చూస్తూ "వసంత కుసుమాకరం-మీ తత్వానికి సరిగ్గా సరిపోయింది" అన్నాడు.

వసంత కుసుమాకరం. ఆయన వ్రాసిన కావ్యాలలో ఒకటై ఉంటుంది అనుకొని-

"అదొకటేనా:- ఇంకా మరొక టేదైనా:..." అంటూ సనిగాడు.

"పోనీ-మీరుగ్గ తేమిటో చెప్పండి. దాంతోబాటు మరొకటుందు కూడా అస్తామ. అన్నారాయన నాకేసి సాను భూతిగా చూస్తూ.

"మందంఉన్నదేమిటి:!"

"మరి మీకేం కావాలి:;"

"మీరు కవిశ్వరులుకారా:!"

"ధలేవారా! నేను కవినేమిటండీ!!- బోర్డు చూశ్లేరా :- ఆయుర్వేద వైద్యుణ్ణి"

"ఆయుర్వేద వైద్యులా:!-మరి మీ పేర ముందు "కవిరాజు" అని పెట్టుకొన్నారు:"-

"ఓ! అదా!- "కవిరాజు" అన్నది పూర్వం ఆయుర్వేద వైద్య పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి యోగ్యతా పత్రంతో పాటు ఇచ్చే బిరుదు,అంటే ఒకరకమైన ఆయుర్వేద వైద్య పట్టాలాంటిది అన్న మాట".

వివరం అర్థం చేసుకున్న నేను- గబగబమెట్లు దిగి ఇవతలి కొచ్చేశాను.

— డి. ఎ. సుబ్రహ్మణ్యశర్మ

లేఖలు

రైతుకి గిట్టుబాటు ధర ఉంటేనే దేశాభివృద్ధి

ఆంధ్రపత్రిక 30-12-88న ప్రచురించిన "తీసుకున్న రుణాలు వెల్లడించాలి" చదివిన తర్వాత ఈ లేఖ వ్రాస్తున్నాను.

నేండికేట్‌వ్యాంకు డిప్యూటీమేనేజర్ శ్రీ జి. వ. రేగోగారు ఖాజీపేటలో ప్రసంగిస్తూ పాడులు తమ హక్కుగాసాంధే రుణాలను తమ దార్యతగా పెట్టిందాలని కోరారు. మంచిదే. అదేసభలో ప్రొద్దుటూరు సర్వీస్‌కాంట్రాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సుబ్బరామి రెడ్డిగారు మాట్లాడుతూ రైతులు ఒక్క వ్యవసాయంపైనే ఆధారపడకుండా అనుబంధవృత్తులు పాడి, కోళ్ళ గొర్రెల పెంపకంలాటివి చేపట్టాలని సలహా ఇచ్చారు. ఇది చాలా విజ్ఞాపరంగావున్నది

చేసే వ్యవసాయంలో ప్రభుత్వాం వ్యవసాయం పంటల ధరల విధానాల వలన నష్టమొస్తున్నదనివైతులు మొరపెట్టుకుంటూ, వ్యవసాయం గిట్టుబాటుగా వుండేలా చేయమని రైతులు ఉద్యమాలు చేస్తున్నారు. పరిస్థితి ఇలావుంటే మీవ్యవసాయంలో సంభవించే నష్టాన్ని అనుబంధవృత్తులద్వారా భర్తీచేసుకోడమ- రైతులకు సలహాలివ్వడం రైతులు వారి ఆర్థిక, సాంఘిక సమస్యలను అర్థం చేసుకోలేదని అనుకోవలసి వస్తున్నది. ఇలా రైతులకు మాత్రమే అనుబంధవృత్తులు చేసుకోండని సలహాలివ్వడం ఎందులకు: అనుబంధ వృత్తులు కూడా గిట్టుబాటు కావని నిరూపించటమ్కోసమా? జరిగిన అనుభవాలున్నాయి. ఈఅనుబంధవృత్తులు పెట్టుబడితో కూడినవి. మార్కెట్ తమ చెప్పుచేతులలో ఉండదని. ఇంకా రుణభారం పెరుగుతుందని రైతులు గమనించి విజ్ఞప్తి.

ఉద్యోగులు జీతాలు చాలడంలేదంటే వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు తమకు లాభాలు రావడంలేదంటే వారిని అనుబంధవృత్తులు చేయమని ఎవరూ అడగరెందుకు? రైతులకు మాత్రమే ఈ సలహాలివ్వడంలో పరమార్థం ఏమిటి? ఉద్యోగులు, వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు తమసంఘటిత శక్తితో ప్రభుత్వాల మేడలు తమ ఎత్తులలో, జిత్తులలో వంచి దెబ్బకొట్టి సరోధపెట్టి తమ కనుకూలమైన విధానాలు రూపొందింప చేసుకొనకలుగుతున్నాడు. పీరాడించినట్లు అనుపున్నాయి ప్రభుత్వాలు.

రైతులకు అనుబంధవృత్తులు చేపట్టమనే బ్యాంకులు, ప్రభుత్వాధికారులు, మేధావులు ప్రణాళికా విధాన నిర్ణేతలు ప్రవచనంగా వారు చేసే వ్యవసాయ వృత్తి గిట్టుబాటు వుండుటకు అవసరమైన గిట్టుబాటు ధరల నిర్ణయం, ఆ ధరలు భద్రతంగా వారికి లభించేలా నిర్ణయాలు వాటి అమలు చేయుటకు ప్రయత్నించాలి. లేకపోతే అనుబంధ వృత్తులు చేపట్టుటకు అవసరంగా రుణాలు తీసుకోవాల్సివస్తుంది. అవి తీర్చగలిగే విధంగా వాటిద్వారా ఆదాయం మార్గం కాదని గ్రహించాలి. లేకపోతే వ్యవసాయానికి చేసిన రుణాంతోబాటు ఈ రుణాలుకూడా తడిసి మోపెవుతాయని రైతులు గ్రహించ విజ్ఞప్తి.

రైతులుచేసే వ్యవసాయం గిట్టుబాటుగా వుండేలాచేస్తే దానిద్వారా వచ్చేమిగులులో తమ కనుకూలమైన అనుబంధ వృత్తిని స్వశక్తితో చేసుకోగలుగుతాడు అప్పుడే నిజమైన అభివృద్ధి సాధించబేలవుతుందని గ్రామీణుల జీవితాలు దాగుపడతాయనీ తెలుపుచున్నాను. నిజంగా రైతుల గ్రామీణుల దేశాభివృద్ధిని కాంక్షించేవారంతా ఈ విధంగా ఆలోచిస్తేనే దేశం బాగుపడుతుందని తెలియచేస్తున్నాను.

ఎస్.వి. శంకరరెడ్డి- స్టేట్‌కన్వీనర్ రైతుసంఘం- 3/75- సైర్‌పురం వీధి నంద్యాం- 518501

గ్రామానికో గ్రంథాలయం ఉండాలి

ఆర్యా, రాష్ట్రప్రభుత్వం మండలానికో గ్రంథాలయం ఏర్పాటుచేస్తామని అధికారులు చెప్పడం బాగానే ఉంది. కానినేడు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుంటే మండలంలో నివసించే ప్రజలందరికీ అందుబాటులో వుండాలి అన్నవిషయంకూడా దృష్టిలో ఉంచుకోవాలి ఒక మండలంలో 10 నుండి 20 కి॥మీ దూరంవరకూ ఉన్న గ్రామాలున్నాయి, కావున మండలానికో గ్రంథాలయం" కాక "గ్రామానికో గ్రంథాలయం" ఏర్పాటుచేసి జన విజ్ఞానానికి తోడ్పడాలి.

బెవర వెంకట రవిశంకర్,సన్‌అప్ ముకుందరావు. ఇనెం- 7-10-12 జి. ప్రకాష్ నగర్ కాలనీ- శ్రీకాకుళం 532001

వార్తలతరువాతసూక్తులు

ఆర్యా, రాత్రి 9-15 నిముషముల ఇంగ్లీషువార్తలు తరువాత సూక్తులను ప్రసారము చేయుచున్నాడు. ఇవిమనకు నిత్యజీవితంలో చాలా ఉపయోగపడును

కాని విశాఖ రేడియో స్టేషన్‌వారు వార్తలయిందు, తరువాత వాణిజ్యప్రకటనలు చేయుచు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు.

తెలుగు వార్తలు తరువాత మంచి సూక్తులను ప్రసారముచేయవలసిందిగా కోరుచున్నాను.

పి. సూర్యనారాయణ, ద్వితీయ బి.ఎ (స్పెషల్ ఇంగ్లీషు) ఎ.వి.ఎన్. కాలేజి. విశాఖపట్టణము.

సూక్తిముక్తావళి

ముహూర్తం జ్వలితం శ్రేయో నచ ధూమాయితంబరమ్
(భారతమ్)

క్షణకాలమయినా జ్వలించడం మంచిది...చిరకాలం పొగబారడంకన్నా... అదేవిధంగా పొగబట్టే పొయ్యివల్ల ప్రయోజనం శూన్యం...కాస్త క్షణమయినా వత్తిగా వెలిగే పొయ్యి ఏదో ప్రయోజనాన్ని సాధిస్తుంది కదా!!

దినఫలం

గంటల పరిచారిగం

శ్రీ విరోధినామ సం. పౌష మాసం. గురువారం శు. పంచమి.

1989వ సం. జనవరి 12, గురువారం శు. పంచమి సా. 12-18 పూర్వాభాద్ర రా. 9, 7 వర్జ్యం: రా. 6-7 మొదలు

1989వ సం. జనవరి 13: శుక్రవారము. శు.పడ్వి సా.10-30 ఉత్తరాభాద్ర. సా. 7-36. శేష వర్జ్యం: 7-37 వరకు

మేషం: స్నేహంగా ఉన్నవారితో వివాదంరావచ్చు. ఉత్తమ వ్యక్తుల సాహచర్యం. అయినవారి సందేశం నిరుత్సాహపరుచుంది.

వృషభం: అదాయలోపం లేదు. శుభదాయకదినం. మీరొలివాదానికి దిగే వాడు ఉంటాడు. ఎలా మెదగుతారో జాగ్రత్త!

మిధునం: అదాయలోపంలేదు. ఉత్తమం స్నేహమున్నది. సదా మద్యాదరమున్నది. అనవసర వ్యక్తులలో పరిచయమున్నది.

కర్కాటకం: రాజకీయంగా మేలైనదినం, సదా గౌరవమున్నది. అనుకూలమిత్రులు చేదువారు. అవదలోఉన్నవారిని అదరించవలసివస్తుంది

సింహం: రాజకీయవాదులకు మేలైనదినం. సదా గౌరవమున్నది. అనుకూలవార్తలు వింటారు. ఇదుగు పొడుగు గొడవలుంటాయి.

కన్య: అదాయలోపం లేదు, మీ మాటను వదిలుంది అనిపిస్తాడు. కృషిలోపంలేకుంటే అన్నిరంగాలందు మేలే గ్రహించండి.

తుల: లావాదేవీలలో యిబ్బంది రావచ్చు. ఇవ్వవలసిన ద్రవ్యం ఏనాడు ఇస్తారో తెలియక యిబ్బంది పడుతాడు. రాజకీయాలు లాభిస్తాయి.

వృశ్చికం: అదాయలోపంలేదు. ఇంకా "పని"బాధ తొంగలేదని గ్రహించాలి. అనుకూలించే వారను కున్నవారు దూరమవుతారు.

ధనుస్సు: రాజకీయంగా మేలు అదాయలోపం లేదు. ఉత్తమం స్నేహం లభ్యమవుతుంది. అవసరాలకు ద్రవ్యం అందుతుంది, శుభకాంక్షలున్నాయి. మాతమిత్ర సమాగమం.

మకరం: ఉత్తమం స్నేహం లభ్యమవుతుంది. అవసరాలకు ద్రవ్యం అందుతుంది, శుభకాంక్షలున్నాయి. మాతమిత్ర సమాగమం.

కుంభం: రాజకీయవాదులకు మేలైనదినం. మీమాట పడుగురిలో చెల్లుతుంది. వృత్తియందు పెంపు చెప్పవచ్చు. రాజకీయంగా మేలే.

మీనం: అదాయమున్నది. దినమంతా ఎలాంటి యిబ్బందిలేక నెరవేరుతుంది. సుఖసంతోషమున్నది. శుభకార్యాన్వేషణకు అస్కారం.

— విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

మహాభారతం

సంస్కృతమూలం: వేదవ్యాసమహర్షి
తెనుగుసేత: రాంపల్లి శ్రీరామచంద్రమూర్తి

ఇరువదిమైదవ యధ్యాయము

[గత సంచిక తరువాయి]

శ్లో॥ త్వంజ్యోతిస్సర్వ భూతానాం॥ త్వమాదిర్యో విధాతసః
త్వంపరమాధ్యాత పరశ్చయః॥ త్వంధాతా త్వంనురోత్తమః॥ 12

భా: నీవే అన్నిప్రాణులయందు జ్యోతివి. సూర్యాగ్నులు నీవే. అశ్చర్యకరమైన భూతములు నీవే, నీవు రాజువి. నీవు సర్వదేవతాశ్రేష్ఠుడవు.

శ్లో॥ త్వంవిష్ణుస్త్వంగం జిష్ణుశ్చ॥ త్వంధేవస్త్వం పరాయణం
త్వం సర్వమమృతం దేవ॥ త్వంసోమః పరమార్చితః 13

భా: నీవే విష్ణువు. నీవే వేయిచన్నులవాడవు. నీవే లేజస్సుగలపురుషుడవు ఎల్లలకు నిక్కనీవే. దేవ! నీవే సర్వమైయున్నావు. నీవే పరమపూజ్యతమైన సోమువు.

శ్లో॥ త్వంయజ్ఞస్త్వంవషట్కారః॥ త్వంధర్మస్త్వం పరాయణం
త్వం సత్యస్త్వం బహుశ్రుతస్త్వంధ॥ కళాకాష్ఠా లవాదిస్త్వం
సంవత్సరస్త్వో మాసా॥ రజస్యశ్చ దినానిచ 14

భా: నీవే యజ్ఞమూర్తివి. నీవేధర్మివి. లవాదివి నీవే. క్షణాదివి నీవే. శుక్లపక్షము కృష్ణపక్షము నీకుబిన్నమైనవి కావు. కళ, కాష్ఠలు నీదూపములే, సంవత్సరము దుదపవులు మాసములు రాత్రులు పగటివేళలు అన్నియు నీవే.

శ్లో॥ త్వమూర్ధ్వమధ సగిరి వనా వసుంధరా
సధ్యాకరం తిమిర పరంపరం రథా
మహాకాశధి సప్తతిమి తిమింగం స్తథా
మహార్ణవాన్ బహుమకరో పుషాకులః 15

భా: నీవే కొండలతో కోనలతో వనములతో గూడిన యుత్తమవసుంధరపు. నీవే చీకటిలేని సూర్యునిలోకూడిన ఆకాశానివి. నీవే తిమి, తిమింగం ముతోడను అనేకమైన మొసళ్ళతోను దుష్టసముద్రంతోను వ్యాప్తమైన పెద్దపెద్ద కెరటములు కలసముద్రపు.

శ్లో॥ మహా యశాస్త్వ మితిసదాభి పూజ్యసే
పనీషి భిస్మది తమనామ హర్షిభిః
అభిష్టుతః పిబసి చసోమ మధ్వరే
వషట్కృ తాన్యి విచహవీంషి భూతయే 16

భా: నీవు మహాయశస్వంపన్నుడవు. అనిమెంచి పండితులు నిరంతరము నిన్నుపూజింతురు. మహర్షులు సర్వదా నిన్నుస్తుతింతురు. నీవు యజ్ఞమానుని అభీష్టసిద్ధికై యజ్ఞములందు సంతసముగా సోమరసమును చేయుదువు. వషట్కారములతో సమర్పించిన హవిస్సులను స్వీకరింతువు.

శ్లో॥ త్వంవిప్రైస్సు తతమి హేజ్యసే ఫలార్థం
వేదాంగేష్వతుల బలేషు గీయసేచ
త్వద్ధేతోర్య జనపరాయణా ద్విజాగ్ర్యా
వేదాంగాన్యభి గమయన్తి సర్వయజ్ఞై

విశ్వదర్శనం

కామెడీచిత్రాలపైమోజు

ఒకప్పుడు అమెరికాలో సెక్సు,క్రైమ్ చిత్రాలకు ప్రేక్షకులఆదరణ బాగా వుండేది. అంటే ఇప్పుడు లేదనికాదు. అయితే కొంత తగ్గినట్లు కనపడుతోంది. పాశ్చాత్య చిత్రాల ప్రభావం మనదేశంమీదపడి ఇక్కడ సెక్సు,క్రైమ్‌చిత్రాలు కొల్లలుగా రావడం జరుగుతోంది. ఇప్పుడు అమెరికాలో అభిరుచి మారిందట. హాస్యచిత్రాలకు ఎక్కువ ఆదరణ లభిస్తున్నదట.

1986లో ఎక్కువ కలెక్షన్‌లు హాస్యచిత్రాలకే వచ్చాయనే "ఎగ్జిబిటర్ రిలేషన్స్ కంపెనీ" అనేఒక సంస్థ వెల్లడించింది. బాక్సాఫీస్ హిట్ అయిన మొదటి పదిచిత్రాలు హాస్యానికి సంబంధించినవేనని తేలింది. వీటిలో మూడు హాస్యచిత్రాల కలెక్షన్‌లు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

వాల్‌డిస్నీ, మరో ప్రొడ్యూసరు కలసి "హు ఫ్రేమ్‌డ్ రోజర్‌రాబిట్" అనే చిత్రం నిర్మించారు. దీనికి వచ్చిన కలెక్షన్‌లు విపరీతం, నిర్మాతలు కూడా ఊహించలేదట. ఎంత కలెక్షను వచ్చిందంటే 15 కోట్ల డాలర్లు మించి వుంది. దీనికైన పెట్టుబడి ఎంతో చెప్పలేదు. ఇది ఒక్క అమెరికాలో వచ్చిన కలెక్షన్ మాత్రమే.

"ఆఫ్రికన్ క్వీన్స్" అనే రెండో చిత్రం ఒక ఆఫ్రికా రాణిమారుడు పెళ్ళికూతురును ఎంచుకోవడంకోసం న్యూయార్క్ రావడం దీని ఇతివృత్తం. ఈ సినిమాకు 12 కోట్ల 80 లక్షల డాలర్ల కలెక్షన్ వచ్చింది. ఇక మూడవ చిత్రం-దానిపేరు "ది జి ఐ" ఒకదాయరు ఒక వ్యక్తిలో పరకాయప్రవేశం కావడం దీని ఇతివృత్తము. దీనికి 11 కోట్ల 20 లక్షల డాలర్లు వచ్చింది. మంచి ఇతివృత్తాలతో హాస్యచిత్రాలు నిర్మిస్తే మన ప్రేక్షకులు కూడా ఆదరిస్తారనడంలో సందేహంలేదు.

రిపబ్లికన్ల ఆగ్రహం

అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన జార్జిబుష్ ఈనెల 20వ తేదీన "వైట్‌హౌస్" కీఱాన్ని అధిరోహిస్తాడు. ఈయనే ఇంతకుముందునుంచే తన మంత్రులను, ముఖ్య అధికారులను ఎంపిక చేసుకోవడం ప్రారంభించాడు. ఈ ఎంపికలు చూచిన రిపబ్లికన్‌పార్టీలోని ఒక వర్గాన్ని కలవరపెట్టింది. రిపబ్లికన్ పార్టీ, డెమొక్రాటిక్‌పార్టీకన్నా మితవాద రాజకీయాలు కలదన్న పేరుంది. ఈ పార్టీలోని వారిలో మరీ మితవాదులున్నారట. బుష్‌మీదకోపమొచ్చింది; ఈరకం మితవాదులేనట. మధ్యేమార్గం అనుసరించేవారిని బుష్ తన మంత్రులుగా ఎంపిక చేసుకున్నందువల్ల ఈ కలకలం బయలుదేరిందంటున్నారు. పదవీ విరమణ చేస్తున్న రోనాల్డ్‌రీగన్‌ను బలపరచేవారికి కొత్తమంత్రివర్గంలో స్థానం లేకపోవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. డెమొక్రాట్లను ఎన్నికలలో ఓడించి అధికారానికి వచ్చిన రిపబ్లికన్ పార్టీ తమను గట్టిగా ఉపయోగించుకున్నారని గెలిచాక ఇప్పుడు తప్పుపట్టలేకున్నారని పార్టీలోని మితవాదులు వ్యాఖ్యానిస్తారు.

విదేశాంగమంత్రి పదవి జేమ్స్ బెకర్‌కి, మేనేజిమెంట్ అండ్ బడ్జెట్ శాఖ రిచర్డ్ దార్మన్‌కి, ఖజానాశాఖ నికోలస్ బ్రేడీకి ఇవ్వడం, వ్యవసాయశాఖ ఎడ్వర్డ్ మాడిగన్‌కి ఇవ్వడం, ఇంకా అనేక ఉన్నత పదవుల్లో కూడా నియామకాలు ఇలాగే వున్నాయి. వీరంతా మోడరేట్లేనని, రీగన్ విధానాలను వ్యతిరేకించిన వారేనని అంటున్నారు. బుష్ నియామకాలు ఆయన పార్టీ అంతరంగిక సమస్యకు సంబంధించినవి, ఇరుపక్షాలకి కాపలనిచ్చి బుష్ నాయకత్వాన ఏర్పడే ప్రభుత్వం విదేశాంగవిధానం ఎలావుంటుందన్నదే,

ఇదేనా భక్తి...?

భక్తికి, మూఢనమ్మకానికి ఎంతో తేడా వుంది. భక్తి భావం మనిషిలో మంచిని ప్రోదిచేస్తే మూఢనమ్మకాలు మనిషిని, సమాజాన్నికి కూడా చేస్తాయి. చివరికి నేరాలు చేయడానికి కూడా ఇవి దారితీస్తాయి. జంతుబలులు, నరబలులు మొదలైనవి ఇలాంటివే. సదసద్వివేక చింతన కలిగిందనుని, సమాజానికి



మేలుకలిగిందాలని భగవంతుని ప్రార్థించడం భక్తి అనిపించుకుంటుంది. అలాకాక భగవంతుడుఉన్నాడి తన కోర్కెలు తీర్చడానికేనని భావించడంలో అర్థం లేదు. అంతేకాక కోర్కెలు తీర్చే నరకు సత్యాగ్రహం చేస్తానని దేవుని ముందు భీష్మించుకు కూర్చుంటే దాన్ని మూఢనమ్మకమే ననాలి. ఇందువల్ల అనర్థం కలిగిన ఆశ్చర్యం లేదు. సరిగా ఇలాంటి సంఘటనే ఒకటి అమెరికాలోని పెన్సిల్వేనియారాష్ట్రంలో జరిగింది.

లారీ కాటమ్ అనే వ్యక్తి భగవంతుని పట్ల అచంచల విశ్వాసం కలవాడు. ఇరవై సెవెంత్‌డే యాడ్వంటిస్ట్ చర్చిలో పాదరీగా పనిచేసి మానుకున్నాడు. ఆ తర్వాత ట్రక్కు డ్రయివరుగా పనిచేశాడు. కొన్నాళ్ళ క్రితం ఈ ఉద్యోగం కూడా పోయింది. ఇడుగుపాడుగువాడు సహాయం చేస్తానన్నా వద్దు పొమ్మన్నాడు. "ఆ భగవంతుడే అన్నిటికీ పున్నాడు. ఆయన మా కుటుంబాన్ని రక్షిస్తుంది అనుకుంటాను". అని కాటమ్ చెప్పకనేగాక తనతో పాటు తన కుటుంబ సభ్యులను కూడా నమ్మించాడు. భార్య, ఐదుగురు కుమార్తెలు అందరూ పస్తులున్నారు. ఇలా మూడువారాలు గడిచింది. దేవుడు "కాకి" ప్రసాదించనే లేదు. కాని తండ్రి మూఢనమ్మకానికి పసిబాలురే బలికావడం బాధాకరం. ఇలా ఆకలితో అలమటించి ఆఖరుకు ఒకపాప చనిపోయింది. ఆ తండ్రి ఆ పాప శవాన్ని ఇంటి వెనుక పాతిపెట్టి ఆ పాప తిరిగి బ్రతుకుతుందని ఎదురుచూడసాగాడు. ఇలా ఎదురుచూస్తూ ఆ పాప శవం కుళ్ళిపోయి దుర్గంధం వెదజల్లేదాకా ఆగాడు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించాడు. ఇలా ఆ పాప మరణానికి కారణమైన ఆ తండ్రిని పోలీసులు అరెస్టు చేశారు. ఇలా ఆ తండ్రి తన కుటుంబ సభ్యులను పస్తులుంచి ఆకలితో మాడ్చి చంపడ

నిరక్షరాస్యత నిర్మూలిద్దాం, రండి

హైదరాబాద్, జనవరి 11 :

సమాజంలో నిరక్షరాస్యత నిర్మూలనకు అన్ని వర్గాల వారు కృషిచేయాలని రామకృష్ణమఠ అధిపతి స్వామి శ్రీ రంగనాథానంద ఉద్బోధించారు. రామకృష్ణ మఠంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ స్వామి రంగనాథానంద సైనికంగా ఉద్బోధించారు. అన్ని అయన సేర్కొంటు ప్రతి మన్ని నిరక్షరాస్యత పెరిగిపోవటం వలనే పేలో విద్యారీపాన్ని పెరిగిందానికి ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు.

స్వామిజి సందేశానికి స్పందించి నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టేందుకు రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు చెందిన కార్యకర్తలు ముందుకు వచ్చారు.

కర్నూలు జిల్లా మిషనరీలకు చెందిన హిందీ అధ్యాపకులు శ్రీ ఎ. మహాదేవయ్యను కూడ స్వామిజి సందేశానికి స్పందించిన వారిలో అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్వశ్రీ టి. వి. పరమేశ్వరరావు ఈశ్వర్‌రెడ్డి, వి. ఎస్. మూర్తి, భాస్కర్‌ప్రసాద్, కమలజయరావు, ఏ. సుధాకర్‌రెడ్డి, ధర్మరెడ్డి వైద్యనాథయ్యర్, ప్రభృతులు కూడ ప్రసంగించారు.

నిరాహారదీక్షను ప్రారంభించిన శ్రీమతి రత్నకుమారిని హోమ్‌మంత్రి శ్రీ కె. కె. వెంకట్రావు పరామర్శించారు. నగరంలో విధ్వంసకాండకు గురైన ప్రాంతాలను చూసారు.

గ్రామ పంచాయతి కార్యాలయం రుద్రారం

మం॥ పటాన్‌చెరు, జి॥ మెదక్

Lr. No. G.P.R. 102/88 తేది 9-1-1989

టెండరు ప్రకటన

గ్రామ పంచాయతి రుద్రారంనకు ఈ క్రింద చూపబడిన వస్తువులు సరఫరా చేయుటకు కార్యనిర్వహణ అధికారి గ్రామ పంచాయతి రుద్రారం వారిచే టెండర్లు కోరబడుచున్నవి. ఇట్టి టెండర్లు తేది 17-1-1989 మధ్యాహ్నం 3గంటల వరకు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండరుదారులు లేదా వారిచే అధీకృతులైన ఏజెంట్లు సమక్షంలో తెరువబడుతాయి. గడువు తేది, సమయము దాటిన పిదప టెండర్లు స్వీకరింపబడవు మరియు అంగీకరింపబడవు.

ఎట్టి కారణము చూపకయే స్వీకరింపబడిన ఏ టెండరును కాని లేదా అన్ని టెండర్లు తిరస్కరించు అధికారము ఈ దిగువ సంతకం దారులు కలిగి యుండును.

టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు 16-1-1989 మధ్యాహ్నం 1గం. వరకు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము 3గంటలకు జారీచేయబడును. టెండరు వెంబడి ధరావత్తు చెల్లించిన రశీదు (దాదాపు తప్పక జత చేయవలసియుండును, అట్టి రశీదు) చెలామణి జత పరచని టెండర్లు తిరస్కరింపబడును. సరఫరాచేయు వస్తువులకు న్యాయపరిధి ఇవ్వబడును. విద్యుత్ పరికరములు ఇతర పిలిప్స్ వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును. (151) మార్కెటింగ్ పరికరములు సరఫరా చేయవలసియుండును. ఆమోదింపబడిన టెండరునకు అడ్వాన్సు చెల్లింపబడదు. పరికరములు రుద్రారం గ్రామ పంచాయతి వద్ద డెలివరీ చేయవలసి యుండును.

సరఫరా చేయవలసిన వస్తువుల వివరములు

1) 125ఎ పెట్రోల్ పంపు పెట్లు కంప్లీటు (10)
2) వసర్ స్ప్రేయరు (3) పారిశుద్ధ్యం పనిముట్లు (4) నీటి సరఫరా వస్తువులు.
3) 5 యం.పి. మోటారు (ఎలక్ట్రిక్)

పై వస్తువులకు గాను రూ. 600/- (అరు వందలు) ధరావత్తు చెల్లించవలసి యుండును. టెండరు వెంబడి ధరావత్తు చెల్లించిన రశీదు జతపరచవలెను. టెండరు షెడ్యూళ్ళు ఒక్కొక్కటి రు. 25/-లకు లభించును. షెడ్యూలు కొరకు ధరఖాస్తు వెంబడి షెడ్యూలు అరీదు రశీదు జతపరచవలసి యుండును. మిగతా అవసరమగు అన్ని వివరములు గ్రామ పంచాయతి కార్యాలయములో పనిచేయు అన్ని వేళలందు పొందవచ్చును.

పి. గోవర్ధన్‌రెడ్డి
సర్పంచ్
గ్రామ పంచాయతి రుద్రారం,
మం॥ పటాన్‌చెరు, జి॥ మెదక్

వి. సుదర్శన్ (బి.కాం.)
కార్య నిర్వహణ అధికారి
గ్రామ పంచాయతి, రుద్రారం,
మం॥ పటాన్‌చెరు, జి॥ మెదక్

ఉప్పల్ కలాన్ పురపాలక సంఘ కార్యాలయము

ఉప్పల్ కలాన్, రంగారెడ్డి జిల్లా

టెండరు నోటీసు నం. E/5041/88 తేది 4-1-89
టెలిఫోన్ : 851893

టెండరు నోటీసు

ఈ దిగువ చూపబడిన పనుల కొరకు రిజిస్టర్డు కాంట్రాక్టరు నుండి నిర్ణీత నమూనాలో సీలుచేయబడిన టెండర్లు కమీషనర్, ఉప్పల్ కలాన్ పురపాలక సంఘము వారిచే 6-2-1989 మ. 3 గంటలకు పురపాలక సంఘము ఉప్పల్ కలాన్ కార్యాలయములో స్వీకరింపబడును. మరియు అదేరోజు తమ కార్యాలయములో మ. 4గంటలకు తెరువబడును. ఈ విషయంలో టెండరుదార్లు ప్రతిపనికి చూపబడిన ధరావత్తును ఉప్పల్ కలాన్ పురపాలక సంఘము ఖాతాలో కట్టబడి, సంబంధిత రసీదులు లిఖిత పూర్వకమైన దరఖాస్తును తేది 20-1-1989 లోగా ఆఫీసులో ఇవ్వగలరు. మరియు తేది 31-1-89 వరకు కార్యాలయము పనివేళలయందు టెండరు దాఖలు మేంట్లు ఇవ్వబడును. ప్రతి షెడ్యూల్లు ధర ఎట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు.

1) పురపాలక సంఘ ఖాతాలో జమచేసిన షెడ్యూల్డు ధర ఎట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు,
2) టెండరు స్వీకరించుట, నిర్ణయించుట వంటి తేదీని, ఏ కారణంచేతనైనా సర్వసాధారణముగా వెలవు దినముగా ప్రకటించినట్లయితే అట్టి టెండర్లు నిర్ణయించిన తరువాత దినమున స్వీకరించబడును.
3) పైన తెల్పబడిన వివరణ ప్రకారముగానే టెండర్లు తెరవబడును.
4) ఏ కారణము లేకుండానే ఒకటి లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు కమీషనరు గారికి అధికారము గలదు.
5) ప్రతి పనికై సూచింపబడినట్లు ప్రతి టెండరు పురపాలక సంఘము, ఉప్పల్ కలాన్ పాలాలో ఇ.ఎం.డి. చెల్లింపబడిన రశీదుతో జతపర్చండి అట్లు లేని యెడల టెండరు పరిశీలింపబడదు.
6) ధరలన్నియు అంకెలలో మరియు అక్షరాలలో రూపాయలు, పైసలు వ్రాయబడి ఉండాలి.
7) ప్రతి పనికై వేరువేరుగా ఇ.ఎం.డి. కట్టిన రసీదు లేదా డిమాండ్ డ్రాఫ్టు జత చేయండి.
8) పురపాలక సంఘమునే రిజిస్ట్రేషన్ గావింపబడిన ప్రతిని విధిగా సమర్పించవలెను.
9) నిరుద్యోగ ఇంజనీర్లు మరియు పట్టేదార్ లేబర్ కాంట్రాక్టు సొసైటీస్ వారు ఇ.యం.డి.ని ప్రతి టెండరు వెంబడి జతచేయవలెను.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఫారం ధర	టెండరు డిపాజిట్	ఇ.యం.డి. 2శాతం	టెండరు ఫారం పంపిణీ తేదీ	టెండరు స్వీకరించు తేదీ
1	2	3	4	5	6	7
1.	ప్రస్తుతం యున్న పాత బి.టి. రోడ్డుపై బి.టి. రోడ్డు వేయుట, సి.డబ్ల్యు. రోడ్డు నుంచి ప్లాస్టిక్ ట్యాంకు వరకు (వెంకటేశ్వర గుడి రోడ్డు) పరిసరాల అభివృద్ధి పథకము క్రింద.	1,00.000/-	52.50/-	2,500/-	K2	నిర్ణీత సమయము

కమీషనర్
పురపాలక సంఘము, ఉప్పల్ కలాన్
రంగారెడ్డి జిల్లా

Printed and Published for Nageswara Rao, Estates Private Ltd. by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29. Editors: C.V. Rajagopal Rao, [Hyderabad]. Chief Editor: S. Radhakrishna. Phones: Business: 68092, Editorial: 68037

టెండరు నోటీసు

కర్నూలు మునిసిపాలిటి

ఆర్.సి.ఎఫ్-2/4497/88
తేది 30-12-88

మునిసిపల్ హోమియో వైద్యశాలకు 1988-89 సంవత్సరమునకు కావలసిన హోమియో పతిక్ మందులు రూ. 6,000-00లకు మించక సరఫరాచేయుటకు ఈ క్రింది సంతకము దారునిచేగాని వారిచే అధికారము పొందిన వారిచేగాని తేది 28-1-89 సాయంత్రము 4-00 గంటలవరకు నిర్ణీత నమూనాలందు కోరబడుచున్నవి. పదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4-15 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు దరఖాస్తులను తేది 15-1-89 నుండి 22-1-89 వరకు తీసుకొనబడును. దరావత్తు సొమ్ము రూ.300-00 25-1-89 తేదినగాని అంతకు ముందుగాని కర్నూలు మునిసిపాలిటీయందు చెల్లించవలెను. దరావత్తు సొమ్మునకు చెక్కులు అంగీకరింపబడవు.

[సం] సి. శేషారెడ్డి
కమీషనర్ ఇన్‌చార్జి

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

హైదరాబాద్ ప్రాజెక్టు సైటువద్ద స్టాటిక్ వైర్ వాటర్‌ట్యాంకులకు అనుబంధ పనులు, పర్వీసులలో ఏర్పాటు చేయుటకై దరఖాస్తులు 27-1-89 నాటికి చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు) ప్యాక్టరీ పరేడ్ గ్రౌండ్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003 వారిచే కోరబడుచున్నవి. అంచనాలరీదు రు.7.56 లక్షలు. దరావత్తు సొమ్ము రు.9,600 ఇతర వివరాలకు 11-1-89 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 613(2098)88

Andhra Pradesh State Electricity Board

మాజీ క్యాజువల్ లేబర్ జాబితా ప్రచురణ

నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్ కాంప్లెక్స్‌నందు యిది వరలో క్యాజువల్ కార్మికులుగా పనిచేసివున్న అర్హులైన మరియు తగిన వాటుగావున్న అభ్యర్థులను నాగార్జునసాగర్ పవర్ హౌస్‌నందునూ మరియు కుడికాలువ పవర్ హౌస్‌నందు భర్తీగావున్న రెగ్యులర్ ఉద్యోగాలలో నియమించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు నిర్ణయం తీసికొన్నది.

నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్ కాంప్లెక్స్‌నకు చెందిన సీల్డ్ ఆఫీస్లవద్ద లభ్యమైన రికార్డుల ప్రకారం మరియు W. P. No. 2555/82, W. A. Nos. 390/85, 481/85 మరియు 973/85 నందు చేర్చబడిన మేరకుగల మాజీ క్యాజువల్ కార్మికుల జాబితా అక్షర క్రమంలో ఈ క్రింద యివ్వబడినది.

1) ఐ. అంతోని, 2) పి. అర్జునరావు 3) యం. అప్పలనాయుడు 4) పి. అహ్మద్ 5) టి. అంజనేయులు 6) యం. అంజయ్య 7) పి. అప్పలనాయుడు 8) యం.డి. అబ్దుల్ సత్తార్ 9) ఆర్. ఆదినారాయణ 10) సి.హెచ్. బర్కయ్య 11) వి. భద్రయ్య 12) సి. చంద్రయ్య 13) కె. చిట్టిబాబు 14) యస్. చల్లా పెద్దయ్య 15) యం. డి. జావర్ 16) జి. గోవిందు 17) ఎ. గోవిందు 18) యం. డి. ఇబ్రహీమ్ షరీఫ్ 19) పి. జాన్ 20) డి. జగ్గారావు 21) పి. బి. జోసెఫ్ 22) కె.యస్.వి. కుమార్ 23) కె. క్రిష్ణ 24) సి. హెచ్. కృపారావు 25) పి. కోటయ్య 26) కె. కృష్ణమూర్తి 27) జి. లక్ష్మన్ 28) ఎ. లోకనాథం 29) జి. మహేష్ 30) యస్. మైకేల్ 31) టి. మహేందర్‌రెడ్డి 32) యస్. హరి 33) వి.వి.ఎల్.ఎన్. మూర్తి 34) ఆర్. నాగరాజు 35) టి.ఎల్. నారాయణ 36) యస్. నాగయ్య 37) యస్. దస్తాగిరి 38) కె.ఎల్. నాగరాజు 39) పి. నసీన్‌బాబు 40) ఎ. పరమేష్ 41) టి. ప్రభాకర్‌రావు 42) వై.వి.ఆర్. ప్రసాద్ 43) టి. రామారావు 44) కె. రంగారెడ్డి 45) టి. రాధాకృష్ణమూర్తి 46) డి. రామదాసు 47) వి.హెచ్. రామచంద్రయ్య 48) వి. రాధాకృష్ణమూర్తి 49) యస్. రాంబాబు 50) పి. సత్యనారాయణ 51) టి.జె. సుందరరావు 52) జి. సత్యనారాయణ 53) కె. సోమేశ్వరరావు 54) యస్. సీతారామయ్య 55) యస్.కె. సుబాని 56) యస్.కె. సుల్తాన్ మొహిద్దీన్ 57) టి. సూరిబాబు 58) యస్. సదర్శనరావు 59) పి.ఎ.వి.పి. శర్మ 60) ఎస్. వికరామకృష్ణ 61) వి. భాస్కర్ 62) జి. పాండురావు 63) డి. వి. సాయిబాబా 64) అల్. వెంకటనారాయణ 65) వి. విజయకుమార్ 66) యస్. వెంకటేశ్వర్లు 67) కె. వెంకటరావు 68) యం. డి. యూసుఫ్ 69) వై. యాదగిరి 70) యస్. వెంకటేశ్వర్లు.

వీరు ఏ పుద్యోగానికైతే పరిశీలింపబడుచున్నారో, సదరు ఉద్యోగానికి అవసరమైన అర్హతలు/అనుభవం కల్గివుండాలి.

మొదటిసారి క్యాజువల్ కార్మికుడుగా నియమింపబడిన తేదీ నాటికి అనుమతింపబడు వయస్సుకు రోవునగల అభ్యర్థులను ఆ మేరకు వయసు సడలింపబడును. క్యాజువల్ కార్మికుడు ఒక వ్రాసిమూలకమైన యీ క్రింది నమూనాలో సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్ & మెయింటెనెన్స్ సర్కిల్, ఎన్.ఎస్.హెచ్.ఎ. స్కీమ్ వారి చిరునామాకు పంపవలెను.

క్రమ సంఖ్య	మాజీ క్యాజువల్ లేబర్ పేరు	తండ్రిపేరు	అతనిని పనిలో నియమించబడిన తేదీ	పుట్టిన అర్హతలు తేదీ		
1	2	3	4	5	6	
మొదటిసారి పనిలోచేరిన తేదీ	పనిచేసిన మొత్తం రోజులు అతను ఏ కాలంలో పని చేసినది నుండి	వరకు	మొత్తం	ఎస్‌సి/ఎస్‌టి/బిసి (ఎ.బి.సి.డి.) రిమార్కులు	లకు చెందినవా?	
7	8	9	10	11	12	

రిజిస్ట్రేషన్ నిబంధనలు ఇచ్చితంగా పాటింపబడతాయి. దరఖాస్తు దారులు చేసే యిచ్చబడిన నమూనాలు అంతా పూర్తిగా ఋజువులతోపాటుండితగు విద్యార్హతలు/ అర్హతలు, సర్టిఫికేట్లు, కులం పత్రాలు అదనంగా ప్రూఫ్‌లు జతపర్చవలెను. వీటిని పూర్తిగాలేనియెడల దివ్యాంగులు/ సర్కిల్ ఆఫీసులో లభ్యమయ్యే రికార్డులపై ఆధారంగా తిరిగి నిరూపించబడును. ఏవైనా లోపంగాని, లేదా అసత్య సమాచారం అందజేసినపక్షంలో పుద్యోగంలో అతనిని నియమించుటకు పరిగణింపబడదు.

పేర్లను ప్రచురించినంతమాత్రాన నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమునందు ఉద్యోగం పొందేందుకు హక్కు పొందినట్లుకాదు. రిజర్వేషన్ నిబంధనలు క్రిందనువచ్చే అభ్యర్థులు తగిన అధికారిచేతధృవీకరించబడిన కులం/ ఫిట్నెస్ సర్టిఫికేట్ జాబితా పర్చవలెను. యీ అన్ని వివరములు లభించాక, కార్యాలయంలో అవసరమైన అన్ని తనిఖీలుచేసినతర్వాత ఇంటర్వ్యూ జరుగు అసలు తేదీ తెలియజేయబడును.

ఇప్పుడు అవసరమైన సమాచారంను యీ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 15 రోజులలోగా అందజేయవలెను. అటు తర్వాత అందుకొన్న సమాచారం మాజీ క్యాజువల్ కార్మికులను పుద్యోగంలో చేర్చుకునేందుకు పరిశీలింపబడదు.

(సం) వి. హనుమయ్య
సూపరింటెండింగ్ ఇంజనీర్, O&N సర్కిల్,
ఎన్.ఎస్.హెచ్.ఎ. ప్రైజాన్,
నాగార్జునసాగర్

ప్రయుసేజికి నిధులు మళ్ళింపు

హైదరాబాద్, జనవరి 11 :

రంగారెడ్డి జిల్లా, ఉప్పల్‌కలాన్ పురపాలకసంఘం వారు 1988-89 సంవత్సరంలో ప్రజాసంక్షేమ పథకాలలో ఒకటైన తక్కువ ఖరీదులో మరుగుదొడ్లలో-కాన్స్టిటూషనల్ పథకానికి కేటాయించినకోటి3లక్షల రూపాయల నిధులను,అదేపురపాలకసంఘ పరిధిలో శాశ్వతభూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఖర్చుచేసుకునేవిధంగా, మళ్ళించు కోవటానికి నిపాదిచేయవలసిందిగాకోరుతూ ఉప్పల్ మున్సిపల్ కాంగ్రెస్(ఐ) కౌన్సిలర్స్ శ్రీ సి.హెచ్.లక్ష్మీనారాయణ, శ్రీ కె.ఆర్.కె.ప్రసాద్, శ్రీలాలయ్యలు అప్పిగూడా, పిది నెం.8లో ఒక ప్రైవేట్ గృహనిర్మాణ కాంప్లెక్సుకు రంగస్థాపన చేయటానికి వచ్చిన కేంద్రమంత్రి శ్రీ జలగంవెంగళరావుకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

బలహీనవర్గాల ప్రజలు ఎవరికి వారు, భూమ్లు నిర్మించుకునే స్థాయిలో లేరనీ, అందరికీ, శాశ్వత ప్రాతిపదికపైన ఉపయోగకరమైన భూగర్భ డ్రైనేజిని మున్సిపల్ పరిధిలో నిర్మిస్తే దాగుంటుందని వారు సూచించారు.

మున్సిపల్ పరిధిలోని రామంతపూర్ ప్రక్కనే ఉన్న మూసీనదిలోకి ఈ డ్రైనేజిని కలపటానికి కూడా సులభసాధ్యమౌతుందని వారు పేర్కొన్నారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టినపైతే అధికసంఖ్యలో ప్రజలు విరాళాల రూపంలో పురపాలక సంఘానికి చేయూతనివ్వటానికి సిద్ధమౌతున్నట్లు వారు అ విజ్ఞప్తిలో తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి, అప్పిగూడా నుండి, రవీందర్‌నగర్ మీదుగా రామంతపూర్ వెళ్ళటానికి దారి ఇప్పించవలసిందిగా వారు కోరారు.

స్థానిక ప్రజలు అప్పిగూడా, నారాయణ, తారనాక ప్రాంతాలలోనున్న పాఠశాలలు, కార్యాలయాలు, మార్కెట్లకు వెళ్ళాలన్నా, అదేవిధంగా పైప్రాంతాలలోని ప్రజలు రామంతపూర్ వెళ్ళాలన్నా కనీసం 5నుండి 6 కి.మీ. చుట్టు తిరిగి రావలసి వస్తుందనీ మామూలుగా అయితే 1కి.మీ. దూరముండుందనీ వారు వివరించారు.

హైదరాబాదును రాజధాని పరిశీలించి. యూనివర్సిటీ అధికారులతో చర్చించి, రవీందర్‌నగర్ వాసులను అడుగుకునే నిరంగా దారి ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కాలేజి విద్యార్థుల శ్రమదానం

నగరంలోని నానల్ రాం భగవాన్‌దాస్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు రంగారెడ్డి జిల్లా కవాడిపల్లి గ్రామంలో ఇటీవల గట్టును నిర్మించారు. దీని వల్ల వర్షా కాలంలో నీరు వృధా పోకుండా కొండపు మరోవైపునున్నచెరువులోకిపీడుమళ్ళించవచ్చు తద్వారా ఏక్కువ సాగుకి వీలవుతుంది.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథం క్యాంపుసు ప్రారంభంచేశారు, శ్రీ కె. ప్రభాకర్‌రావు స్వాగతోపన్యాసం రాశారు. సత్యమోహన్ వందన సమర్పణ చేశారు.

నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ పై శిక్ష ధృవీకరణ

హైదరాబాదు, జనవరి 11 :

హైదరాబాదు నిలోఫర్ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. వెంకటరామిరెడ్డి పెట్టుకున్న క్రిమినల్ అపీల్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. అతనిపై అవినీతి నేరాలను విచారించే ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి విధించిన శిక్షను ధృవీకరించింది. కాని ఆ శిక్షను ఒక సంవత్సరంనుండి కోర్టు పనిచేసే సమయం వరకు తగ్గించింది.

డాక్టర్ ఎస్. వెంకటరామిరెడ్డి ఒక వ్యక్తి నుండి అతని నిద్దను ఆసుపత్రిలో చేర్చుకోవడానికి రూ. 100లంచం అడిగి తీసుకొంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు అయనను పట్టుకొన్నారు.

విద్యాశాఖాధికారి అప్పీలు కొట్టివేత

మెదక్‌జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గెజెటెడ్ పరిపాలనాధికారి శ్రీ ఎన్.రఘ్లు. మేరీదాస్ పెట్టుకొన్న స్పెషల్ లీవు పిటిషన్‌ను భారత సుప్రీం కోర్టు కొట్టివేసింది. అవినీతి నేరాలను విచారించే హైదరాబాద్ రెండవ అదనపు స్పెషల్ జడ్జి శ్రీ మేరీదాస్‌కు అవినీతి నిరోధక చట్టం నిబంధనల ప్రకారం 6నెలల కఠిన జైలుశిక్ష, రూ. 200 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరొక రెండువారాల జైలుశిక్ష విధించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అయనపై నేరారోపణను ధృవీకరిస్తూ జైలుశిక్షను న్యాయస్థానం పని చేసే సమయంవరకు తగ్గించింది. కాని అయనపైక్రింద న్యాయస్థానం విధించిన జరిమానాను ధృవీకరించింది.

సిద్దిపేటలోని లిటిల్‌ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూలుకు సంబంధించి టీచర్స్ గ్రాంటుకుచెందిన బిల్లులను ఆమోదించడంకొరకు శ్రీ మేరీదాస్ రూ. 500 లంచం తీసుకొంటున్నప్పుడు ఎసిబి అయనను పట్టివేశారు.

అన్న కుమారుడిని చంపి పినతండ్రుల జైలుపాలు

ఏలూరు జనవరి 11 పరిహద్దుతగాదాకు సంబంధించి అన్న కుమారుడిని దారుణ హత్యచేసిన ఇద్దరు పినతండ్రులకుయావజ్జీవ జైలు శిక్షవిధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ కె. రంగారావు సోమవారంనాడు తీర్పు యిచ్చారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం పాల కొల్లు సమీపంలోని సైడ్‌కుంట గ్రామానికి చెందిన సాకా రంగారావుకు చెందిన స్థలంలో రాజారావు, ప్రభాకర్‌రావులు కొబ్బరి మొక్కలు నాటారు. వారిమధ్య సరిహద్దు ఘర్షణ ప్రారంభమైంది.

1987వ సంవత్సరం అక్టోబరు 9వ తేదీన ఉదయం రంగారావు ఇంటిపనులు పూర్తి చేసుకొని ఇంటి ప్రక్కనే ఉన్న పంటబావిలో చేతులు, కాళ్ళు కడుగుకొంటూండగా వెనుకనుండి ప్రభాకర్‌రావు, రాజారావులు కర్రలతో గుడిపాడులో వచ్చి పొడిచి చంపారు.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ ఎం.ఎస్. ఆర్. గోపాలరావు వాదించారు. (వి)

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

ప్రేమ - కాంత్, మీరా, గోకుల్, ప్రశాంత్, సురేష్, రాఘవేంద్ర, నాజాలి.
కర్కోటకుడు - తారకరామ, రాజ్యశ్రీ, శ్రీకృష్ణచిత్రమందిర్ చైతన్యరథం, ఓడియన్, అంజలి మీరాడీలక్స్
లోడుదొంగలు - మనోహర్ శిష్టుహాల్
ఇల్లుఇల్లాలుపిల్లలు - సుభాష్
రక్తాభిషేకం - దేవి 70, రాధిక
ప్రజాప్రతినిధి - సంధ్య 70, సుప్త
ఉగ్రనేత్రుడు - వెంకటేశ్
మొదటి అనుభవం - అమరావతి.
విక్రమ్ - సంధ్య35, శ్రీదేవి
ముగ్గురుకొడుకులు - దీపక్, సర్కిక్
దొంగకోళ్ళు - శ్రీనివాస.
ఆడదే ఆధారం - షాలిమేటర్
సత్యభామ - పద్మగిరి
న్యాయంకోసం - సుదర్శన్ 70,
మాయాబజార్ - మేనక
విజేత - శ్రీరమణ
ముప్పుగోపాలుడు - శ్రీనివాస (ఉప్పల్)
యమకింకరుడు - అశోక్
వారసుడొచ్చాడు - రామ్
నాయకుడు - సుదర్శన్ 35
మరోపోరాటం - అప్పర
దొంగ - కోణార్క్
సంఘర్షణ - ద్వారకామాయి
స్వయంకృషి - రామచంద్ర
పైలీసెంబర్ 786 - నవరంగ్
పసివాడిప్రాణం - శోభన

హిందీ

వర్ధి - రామకృష్ణ 70
అజంతా, అరాధన, శామ్, తిరుపుల, రాజాడీలక్స్, యాదగిరి, విమల్, రామా
మేరిజాన్ - రాయల్, ఆనంద్, కమల్, మిలన్, వెంకటాద్రి, సూరజ్
గంగ జమునా సరస్వతి - మహేశ్వరి, మంజు
రాతిల్ - పరమేశ్వరి
గులామి - సంతోష్
ఏక్‌నయారిస్తా - జమున్
తరానా - దిల్‌షాద్
తేరాజ్ - వెంకటరమణ, సరాజ్
లోఫర్ - పాలెన్
గీతా మేరా నామ్ - అల్కా
పరీక్షా - రామకృష్ణ 35
కయామత్‌సే కయామత్ తక్ - బాలకృష్ణ, సన్న, సత్యం
ఘర్ ఘర్‌కి కహానీ - అత
సిందూర్ - ప్రతాప్
మదర్ ఇండియా - సమా
దాంచే టు గోవా - పద్మావతి

పిపి హోటల్ ఐసీ - పల్లవిరీలక్స్
అవోప్యార్‌కరే - డ్రీంలాండ్
రామా వో రామా - సత్య

ఇంగ్లీషు

బాడీస్ అప్ - స్కైలైన్, లాంబా
ఫాలింగ్‌ఇన్‌లవ్ - సంగీత్ 70
ఫైనల్‌మిషన్ - షాలిమార్
ఐడియల్ మారేజ్ - స్టెర్లింగ్
ది సీక్రెట్ ఆఫ్ ప్లే సక్సెస్ - సూర్య 35
రిస్ ఇండ్ లెడ్ డై - సూర్య 70

ఉదయం ఆటలు

తెలుగు

కర్కోటకుడు - ఓడియన్, అమరావతి
రోడుదొంగలు - సంధ్య 35
ఓ కార్యకర్త - అత
పట్టాలిల్లు పెట్టిల్లు - శ్రీనివాస
మొదటిఅనుభవం - షాలిమార్
రక్తసింధూరం - దీపక్
ప్రజాప్రతినిధి - మీరాడీలక్స్
ఇల్లు ఇల్లాలు పిల్లలు - మహేశ్వరి, మంజు, విమల్.
ఉగ్రనేత్రుడు - సంధ్య 70.
పెళ్ళికానుక - పద్మగిరి
దొంగకోళ్ళు - దేవి 70, నీలిమహల్, అంజలి
శ్రీదేవికామ, కీకటాక్షము - మేనక
త్రినేత్రుడు - మనోహర్
ప్రేమ - సుభాష్
సత్యభామ - రామచంద్ర
కడకటాలాడుద్రయ్య - వెంకటేశ
అర్ధరాత్రిహత్యలు- ద్వారకామాయి
రక్తాభిషేకం - కోణార్క్
పుష్పకవిమానం - పరమేశ్వరి
యమకింకరుడు - సుదర్శన్ 70
అరాధన - సుదర్శన్ 70 (1.00)
సుదర్శన్ 35
ముప్పుగోపాలుడు - రామకృష్ణ 70
మహాసంగ్రామం - శ్రీదేవి
లేడీస్‌డ్రైవర్ - సంపూర్ణ

హిందీ

రామాయోరామా - కృష్ణ35
తేజాబ్ - సంతోష్
న్యూఢిల్లీ - వెంకటరమణ
తల్వార్ - జమున్, సరాజ్.
సుంజిర్ మంజిర్ - సన్న
అగ్ కి షోలే - పద్మావతి
లవ్ 86 - రాయల్
హోటల్ - శామ్
ఇంతకామ్ - మిలన్
పీదాకరో - లాడీలీక్స్
మర్ ఏక్ మందిర్ - శోభన
బల్లా బౌరత్ కా - అనంద్

ఇంగ్లీషు

ది టెన్ కమాండ్ మెంట్స్- సంగీత్ 70 (12.00)
డేటిల్ స్ట్రాబర్ - సూర్య 35

కడుపు నెప్పితో ఆత్మహత్య

మిర్యాలగూడ, జనవరి 11 :

కడుపు నొప్పి బాధ భరించలేక స్థానిక సుందర్‌నగర్ ప్రాంతంలో నివసించే కూరపాటి శివసంజని (18) అనే యువతి బావిలో పడి మరణించింది. ఈ నెల 6 ఉదయం కమగొప్పట్టు స్థానిక పోలీసు అవుట్‌పోస్టు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ లింగయ్య తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రయివేటు పాఠశాలలో టీచరుగా పనిచేస్తూ కడుపు నొప్పి బాధవల్ల నెల్రాకితం ఉద్యోగం మానుకొన్నదని తెలిపింది.

ఈ నెల 5 ఉదయం ఆమె ఇంటి నుండి వెళ్ళిందని అయితే 6వతేదీ ఉదయం ఆమె శవం సుందర్‌నగర్ ప్రాంతంలోని ఒక బావిలో తేలియాడుతుండగా గుర్తుపట్టారని ఎ.యస్.ఐ. తెలిపాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మరణించిన యువతికి 4 నెలల క్రితం వివాహమాయిందని అయితే వివాహమయిన కొన్నాళ్ళకే భర్త మరణించాడని తెలిసింది. (స.నా.)

దుకాణ యజమానుల నిరసన

నిర్మల్, జనవరి :

గత నెల 30న నిర్మల్‌పట్టణంలో రాడికల్స్ ఇచ్చిన పిలుపు మేరకు వ్యాపారస్తులు బంద్‌పాటిస్తే పోలీసులు బలవంతంగా అంగడి పగులగొడుతూ, దౌర్జన్యంగా అక్కడ వచ్చి, వారిని కొట్టారు. యువకులకు వార్నింగ్ ఇవ్వాల్సిన పగులగొట్టి రక్షణ లేక తెరవడం లాంటి పోలీసు చర్యలకు నిరసనగా నిర్మల్ పట్టణ వ్యాపార కార్యాచరణ సమితి పిలుపు మేరకు నిర్మల్ వ్యాపారులు మరునాడు బంద్ పాటించారు. బంద్ ప్రశాంతంగా జరిగింది.

పోలీసుల రక్షణ కల్పించలేకన్న భయంతో దుకాణాలు మూసివేస్తే పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించడం అన్యాయమని, ఈ దౌర్జన్యకర చర్యపై న్యాయవిచారణ జరిపించి బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకొని న్యాయం చేకూర్చాలని స్థానిక అర్.డి.వో అపీసుకు వ్యాపారస్తులందరూ ఊరేగింపుతో వెళ్లి అందచేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఊరేగింపులో మాజీ డిప్యూ

సినిమా ముచ్చట్లు

సురేష్ బ్యానరుపై "రఖ్‌వాలా"

నిర్మాత డి. రామానాయుడు యిటీవల వెంకటేష్ హీరోగా, దాసరి దర్శకత్వంలో నిర్మించిన 'బ్రహ్మపుత్రుడు' విడుదలైన అన్ని కేంద్రాలలోనూ నూరు రోజుల వేడుకను చవిచూసింది. ఇప్పుడు అచిత్రాన్ని డి. రామానాయుడు తమ సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కె. మురళీమోహనరావు దర్శకత్వంలో అనిల్‌కపూర్ హీరోగా హిందీలో 'రఖ్‌వాలా'గా పునర్ నిర్మిస్తున్నాడు. హిందీలో నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంతో జరుపుకుంటోంది. ఈ చిత్రం మూడో షెడ్యూల్ హైదరాబాద్‌లో డిసెంబర్ ప్రారంభంఅయింది.

దాసరి గెస్ట్‌హౌస్‌లో 'రమాజ' పాల్గొన్న సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ మూడో షెడ్యూల్‌లోనే రెండు సాంగ్స్ కూడా చిత్రీకరిస్తామని హిందీ చిత్రంలో మొత్తం అయిదు పాటలుంటాయని రామానాయుడు తెలిపాడు. ఇప్పటికి నాలుగు పాటలు రికార్డ్ చేసామని మొదటి షెడ్యూల్‌లో ఒకపాట చిత్రీకరణ కూడా చేస్తామని చెప్పాడు.

స్టూడియోస్‌లో బజార్ స్ట్రీట్‌లో అనిల్ కపూర్, పర్వీన్ మీద చిత్రీకరించాడు. తెలుగు బ్రహ్మపుత్రుడు చిత్రంలో ఈ పాటను వెంకటేష్ మీద క్లబ్‌లో చిత్రీకరించాడు. ఫిబ్రవరిలో నాల్గో షెడ్యూల్ ఉంటుంది. ఈ షెడ్యూల్‌తో చిత్రం పూర్తి అవుతుందని నిర్మాత తెలియజేశాడు. హిందీలో నిర్మిస్తున్న ఈ రఖ్‌వాలా చిత్రంలో వెంకటేష్ దరించిన పాత్రను అనిల్‌కపూర్ రజని ధరించిన పాత్రను పర్వీన్, జయసుధ నటించిన పాత్రను షబనాఆజ్మీ, వై. విజయ దరించిన పాత్రను నీలం మోహన్, మోహన్‌బాబు దరించిన పాత్రను సురేష్‌ఓబ్రాయ్, నూతన ప్రసాద్ దరించిన పాత్రను ప్రేమ్ చోప్రా, శ్రీవిద్య దరించిన పాత్రను తనూజ దరిస్తున్నారు.

ఈ హిందీ చిత్రానికి మాటలు — కమలేష్ పాండే. పాటలు-సమీర్, సంగీతం-ఆనందమిలిన్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ-కె.యస్. ప్రకాశ్, ప్రొడక్షన్-విజయకుమార్, శాస్త్రి, నిర్మాత-డి. రామానాయుడు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం-కె. మురళీమోహనరావు.

మరో 13భాగాలుగా టెలికాస్ట్ కానున్న రెండు టి.వి. సీరియల్స్

ప్రియా ప్రొడక్షన్సు పతాకంపై నిర్మించి 13 భాగాలుగా ప్రదర్శించబడిన టి. వి. సీరియల్ "భోజరాజు కథలు" చిత్రానికి మరో 13 భాగాలు పొడిగింపు లభించినట్లు దర్శకుడు మణిశంకర్ నిర్మాత నాగేంద్ర ప్రసాద్ యీ నెల 4న అన్నపూర్ణా స్టూడియోలో జరిగిన పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. ప్రజలు పత్రికలు యీ చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారని తమ సంతృప్తి వ్యక్తపరచారు.

టి. వి. గురించిన చిన్నచూపు పారిపోయి అనగాహనం రాంగించుకుని యీ సీరియల్ చిత్రం రోజుకొకటి దన్నాడు. ఈ పొడిగింపు సందర్భంగా రెండు సన్నివేశం రికార్డింగ్ వీడియోలో 4వ తేదీన చిత్రీకరించారు. ఫిబ్రవరి రెండవ వారంలో ప్రారంభించి 13 వారాల పాటు టెలికాస్ట్ కాగలదని నిర్మాత చెప్పాడు. ప్రజాదరణ పెరుగుతూ పరిచయానికి మరింతగా కృషి చేస్తామని మణిశంకర్ తెలియజేశారు. జనవరి రెండవ వారంలో రెగ్యులర్ షూటింగు సాగుతుంది.

'రెబెల్ రాజకృష్ణ'కు మరో 13 వారాల పాటు అనగా మూడవ పొడిగింపు అనుమతించినందున, ఫిబ్రవరిలో షూటింగు ప్రారంభిస్తామని జూన్‌లో టెలికాస్ట్ కాగలదని తెలిపారు. ఇది టి. వి. సీరియల్స్ చరిత్రలో ప్రత్యేకమైన, ఒక రికార్డు అని చెప్పారు. మొత్తం దీనిలో 34 ఎపిసోడ్స్ అవుతాయన్నారు.

ఈ 'భోజరాజు కథలు' సీరియల్‌కు దర్శకుడు మణిశంకర్, నిర్మాత నాగేంద్రప్రసాద్.

'మర్యాదరామన్న' టి.వి.సీరియల్

[illegible] పతాకంపై దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వంలో దూరదర్శన్ నిర్మిస్తున్న టీవీ సీరియల్ 'మర్యాదరామన్న' జనవరి 15నుండి ప్రసారమవుతుందని నిర్మాత సీతాదేవి తెలిపారు.

తెలుగునాట [illegible] ప్రసారంలో వున్న 'మర్యాద రామన్న' కథ ఆధారంగా రూపొందిస్తున్న ఈ టీవీ సీరియల్ మరోసారి వారాల పాటు ప్రతి ఆదివారం ఉదయం ప్రసారం అవుతుందని సీతాదేవి చెప్పారు.

మర్యాద రామన్నగా [illegible] శంకర్ నటించిన ఈ సీరియల్‌లో వి.బి. రాజు, [illegible], ఎల్. విజయకుమార్, ఎల్. మాస్టర్ అనిసందన, చంద్రశేఖర్, సోమ, సమత, తదితరులు యితర పాత్ర ధారులు.

సీతాదేవి నిర్మాణంలో రూపొందిన ఈ సీరియల్‌కు మాటలు-ధర్మవరపు సుబ్రహ్మణ్యం, పాటలు - యామినీ [illegible], సంగీతం-పాలగుమ్మి విశ్వనాథం, ఛాయాగ్రహణం- [illegible], కళ-వాసుకి రాజు, అసోసియేట్స్-[illegible], [illegible], అసిస్టెంట్-[illegible], మేకప్-[illegible], ఎడిటింగ్-[illegible], ఎస్. పంచు, ప్రొడక్షన్-చిరంజీవి, స్క్రిప్ట్, దర్శకత్వం-దుర్గానాగేశ్వరరావు.

పాఠాలు తర్వాత చూద్దాం, మరుగుదొడ్లవివరాలు సేకరించండి

అదోని, జనవరి 11 :

సామాన్యంగా మనుష్యులు, పశువుల జనాభాసేకరణకు, ఎన్నికలు తదితరముల నిర్వహణ టీచర్లకు అప్పగించడం జరుగుతుంది. ప్రస్తుతం అదోని మునిసిపాలిటీ అధికారులు పట్టణములోని మరుగుదొడ్ల వివరాలసేకరణ కూడా మున్సిపల్ సెకండరీ, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అప్పగించారు.

అదోని పట్టణంలోని వివిధ వార్డులలోని కుటుంబాలు, వాటి యజమానులు, యస్.సి, యస్.టి, వివరాలు, ఇంటికి విద్యుచ్ఛక్తి, నీటి సౌకర్యం, యజమాని నెలసరి ఆదాయం, ఇంటికి ఏ రకమైన మరుగుదొడ్డి ఉందేది, డ్రైనైపు ఉన్న పక్కాగా వుందా, యజమాని విద్యుత్, నీటి, శుభ్రతకు ఎంత ఖర్చు చేసేవి, ఇంటిలోపల లేక బయట మరుగుదొడ్డి నిర్మాణానికి అవకాశాలున్నాయా లేక కొత్త మరుగుదొడ్డి కట్టించుకోవానికి తగిన స్థలం ఉందా అని సుమారు 25 అంశాలు కూడిన జాబితా తయారుచేయవలసి ఉంది.

మునిసిపాలిటీలో వివిధ వార్డులలో బాగా పరిచయమున్న బిల్లు కలెక్టరు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లున్నా మరుగుదొడ్ల వివరాల సేకరణ టీచర్లకు అప్పగించడం అన్యాయమని, బోధనకుంటుపడుతుందని టీచర్లు అంటున్నారు. కొంత మంది టీచర్లు తమ అయిష్టతను వ్యక్తంచేస్తే ఇతర స్కూళ్లకు బదిలీచేస్తామని మునిసిపల్ అధికారులు బెదిరించి, వారి తరఫున ఈ పనిభారాన్ని పెట్టడం జరిగిందని తెలుస్తుంది. (కం)

పనిచేయనిబయోగ్యాసు ప్లాంట్లు

అదోని, జనవరి 11 :

అదోని డివిజన్‌లో 7 బయోగ్యాసు ప్లాంట్లు తెలుగు గ్రామీణ క్రాంతి పథకం ద్వారా పూర్తి గ్రాంటు క్రింద నిర్మింపబడినాయి. అందు గ్రామ పంచాయితీ వాటాడు, 25 వేలు ఈ బయోగ్యాసు ప్లాంట్లు సాదాపురం, ఇస్వి, కోనిగి, మంత్రాలయం, పత్తికొండ అలూరు, మద్దికెరలో ఏర్పాటు చేయడం జరిగింది. సాదాపురం, పత్తికొండ బయోగ్యాసు ప్లాంట్లు రు. 3 5 లక్షలతోను, మిగిలిన ప్రాంతాలలో రు. 2.7 లక్షలతో మొత్తం రు. 20.5 లక్షలతో అన్ని నిర్మాణం పూర్తిగా జరిగాయి. కోనిగి, మంత్రాలయం, ఇస్వి, సాదాపురంలో బద్దిదాడులు గుర్తించడం జరిగింది. కాని అలూరు, పత్తికొండ, మద్దికేరలో ఇంకా గుర్తించడం జరుగలేదు. ప్రతి ప్లాంటుకు 25 మందిలబ్ధిదాడులుగుర్తించడంవాటికిఒక్కొక్కరు ఒక బకెటుచేత ఇవ్వాల్సిఉంటుంది. కాని ప్లాంటు ప్రారంభం కావడాన్కి తొలుత 10రోజుల పీడ అవశ్యకత ఉంది. కాని అంత పీడ సంపాదించడం కష్టంగా ఉందని తెలిసింది. గ్రామ పంచాయితీలు పీడ ఇవ్వాల్సి ఉంది. కాని అది సులభంగా లభ్యంకానందున కర్నాటక ప్రాంతంయందలి నీడగుప్పు తదితర సమీప ప్రాంతాలనుంచి పీడసేకరించుటకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. (కం)

భవంతుల నిర్మాణంలో ---

కోదాడ, జనవరి 11 :

భవంతుల నిర్మాణంలో రాళ్ళుమోసే కూలీల జీవితాలకి సాంఘిక రక్షణ్ణ చట్టాల నివర్తనై లక్షలాదిగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు సంఘం నిర్మాణానికి సమాయత్తం కావాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ మళ్ళకృష్ణ భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చాడు.

యీనెల 3వ తేదీన జరిగిన ఒక సమావేశంలో 200 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. సమావేశానికి శ్రీ షేక్ మీరా సాహెబ్ అధ్యక్షత వహించాడు. జిల్లా యూనియన్ ఏర్పాటు చేసుకొనుటకు నిర్ణయించాడు. కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ శంకరపట్టి వెంకటేశ్వరరావు కోదాడ పట్టణ ఎ.ఐ.టి.యు.సి. కార్యదర్శి శ్రీ షేకంతీప్ ప్రసంగించారు అనంతరం శ్రీ టమటం వెంకటరెడ్డి గౌరవాధ్యక్షులుగా శ్రీ షేక్ మీరా సాహెబ్ అధ్యక్షులుగా శ్రీ షెర్ల లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శిగా శ్రీదేవిరెడ్డి కొండారెడ్డి కోశాధికారిగా మరో 70 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

సరదా సరదా సిగరెట్టు, రైతులకేమో ఇక్కట్లు

మహబూబ్‌నగర్, జనవరి 11 :

సరదా సరదాగా కాల్చే సిగరెట్టుకి కావలసిన పొగాకును పెంచడం చాల కష్టంతో కూడుకొన్నదని, ఎన్నో అప్పులు ఎదుర్కొని పండించిన పొగాకు ధర మధ్యదళారీలవల్ల రైతులకి గిట్టుబాటుగా ఉండటంలేదు.

కొల్లాపూర్‌లో పీడి. పొగాకు పండించే రైతులకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలేక తీవ్ర నష్టానికి గురి అవుతున్నాడు. తమ శ్రమకు తగిన ఫలం లభించేలా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని రైతులు కోరుతున్నారు.

ఓటర్ల నిర్లిప్తత

మిర్యాలగూడ, జనవరి 11 :

మిర్యాలగూడ పట్టణంలోని భాగ్యలక్ష్మి సూపర్‌బజార్ పాలకవర్గం ఎన్నికల్లో ఎవరు పోటీ తీయించి గుర్తింపు కార్డు తెస్తే వారికే మా ఓటు అంటూ నిర్లిప్తంగా ఓటర్లు ఉన్నారు.

సుమారు 2433మంది సభ్యులున్న యీ సూపర్‌బజార్‌కు 12 మంది డైరెక్టర్లను ఈ నెల 16న ఎన్నుకోవలసి ఉంది.

సుమారు 23 మంది డైరెక్టర్ల పదవుల కోసం పోటీలో ఉన్నారు. ఇందులో తెలుగుదేశంకు చెందిన వారు బి.జె.పి. హార్మిస్టులతో పొత్తుకలిపి ఒక వర్గంగా పోటీ చేస్తుండగా, కాంగ్రెస్‌కు చెందిన వారు ప్రత్యర్థులుగా ఉన్నారు. సూపర్‌బజార్ ఎన్నికల పట్ల సభ్యులకు ఆసక్తి లేకపోగా, పోటీలో ఉన్న అభ్యర్థుల సభ్యులు ఇళ్ళకు వెళ్ళి, రెండు పోటోలు తీయించి ఓటు చేసేందుకు లక్షలుగా చేయించి గుర్తింపు కార్డులు ఇస్తున్నారు. ఎన్నికలు ఈ నెల 16న ఉండగా ఇంతవరకు కేవలం 400 మంది సభ్యులు మాత్రమే గుర్తింపు పొందగలిగారని తెలిసింది. (న.వా.)

టెలిఫోన్ ఎక్స్ఛేంజీల్లో అంధులకవకాశం

న్యూఢిల్లీ, జనవరి 11 :

టెక్నాలజీలో నిజాతీయనేత్రవికలాంగుల సంస్థ బ్రెయిలీ రివిలోసాయి మిషిన్ల రంగాల్లో అంధులు పాల్గొనే విధంగా ఉపయుక్త కార్యక్రమాలు రూపొందిస్తుంది. కేంద్ర సంచార మంత్రిత్వశాఖకు చెందిన ఈ సంస్థ అంధులు నడపడానికి వీలున్న 100 టెలిఫోన్ ఎక్స్ఛేంజీ బోర్డులను రూపొందించింది. దీనిలో పొడవాటి స్విచ్ బోర్డు ఉంటాయి. టైటు పెంగే గుడ్డులకు బదులుగా బ్రెయిలీ గుడ్డులు వినియోగించబడతాయి.

ఈ సంస్థ ప్రస్తుతం విదేశాలలో మాత్రమే లభ్యమైన బ్రెయిలీ షార్ట్ హాండ్ యంత్రాన్ని కూడా రూపొందించింది. ఈ యంత్రం ప్రస్తుతం గుజరాతీ, మరాఠీ భాషల్లో రూపొందించడం జరుగుతుంది. అంధులకు ఉపాధ్యాయులే వ్యక్తిగతంగా కూడా అందించు అవకాశాలు కల్పించే విధంగా సంస్థ కృషిచేస్తుంది.

సింగూరు జలాల కోసం మహిళల నిరాహారదీక్ష

జోగిపేట, జనవరి 11 :

సింగూరు ప్రాజెక్టునుండి సేద్యానికి నీటిని అందించాలని అందోల్, పుల్‌కల్, మునిపల్లి మండలాల కార్యాచరణ కమిటీ పక్షాన జరుగుతున్న రిలే నిరాహారదీక్షల పందర్భంగా ఏర్పాటైన సభలో సింగూరు ప్రాజెక్టు కాలువల కార్యాచరణ కమిటీ కార్యకర్త శ్రీ బందాడు గాలయ్య ప్రసంగిస్తూ ఇంటనగరాలకు మంచినీటిని గొనిపోయే ఉద్దేశ్యముతో సింగూరు వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడే రైతులు ఆందోళన చేయగా 1980 సంవత్సరంలో ప్రభుత్వం 445క్యు.సె. జారీ చేస్తూ అందోలు, పుల్‌కల్, మునిపల్లి, మండలాలకు రెండు టి.యం.సిల నీరు యివ్వాలని నిర్ణయించినట్లు, అందుకు రు.11కోట్లు కేటాయించి ప్రాజెక్టుకు ఇరు ప్రక్కల రెండు తూములు నిర్మించినట్లు శ్రీగాలయ్య వివరించాడు.

1983లో అధికారంలోకి 'దేశం' ప్రభుత్వం రాగానే ఇక్కడి నీరులు ఇతర చోట్లకు మళ్ళించి ఇక్కడి రైతాంగం నోరు నొక్కిందని శ్రీగాలయ్య విమర్శించాడు.

రిలేనిరాహారదీక్షల కార్యక్రమంలో ఈనెల6వతేదీన అరుగురు మహిళలు నిరాహారదీక్షలో పాల్గొన్నారు. శ్రీమతులు పి.పోచమ్మ, సి.సత్యమ్మ, ఎ.సాయమ్మ, టి.సత్యమ్మ, ఎస్.అయిలమ్మ, ఎం. బుర్రెమ్మ నిరాహార దీక్ష చేశారు. (కం)

సినీ సంస్థల నష్టం రు. 7 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ జనవరి 11 కోస్తాజిల్లాల్లో థియేటర్లు,పంపిణీ సంస్థలకు ఇటీవలజరిగిన విధ్వంసకాండవలనసుమారు7కోట్ల మేరకునష్టం వాటిల్లిందని చలనచిత్ర అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు శ్రీ డి.వి.ఎస్ రాజు వెల్లడించాడు.

ఆదివారం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, 60 సినిమా థియేటర్లు పాక్షికంగానో, పూర్తిగానో దెబ్బతిన్నాయని, 12 పంపిణీసంస్థలకు హాని జరిగిందని ఆయనఅన్నాడు. థియేటర్ల నష్టం రు.5 కోట్లు, పంపిణీసంస్థల నష్టం రు 2 కోట్లుగా ఆయన అంచనా వేసాడు.

నికరనష్టంలో 20 శాతం మొత్తాన్ని వడ్డీలేని రుణంగా తమ సంస్థ ద్వారా ప్రభుత్వం రుణంగా ఇస్తుందని, 4 ఏళ్ళలో తిప్పాల్సి వుంటుందని ఆయన చెప్పాడు.

అభివృద్ధి సంస్థకూడా తగిన ఆర్థిక సహాయం చేస్తుందని. 13 శాతం వడ్డీ 9శాతం వడ్డీకి తగ్గించి సహాయం అందుతుందని శ్రీ రాజు చెప్పాడు.

మూసబడిన థియేటర్లకు వినోదపన్ను మినహాయింపును ప్రభుత్వం ప్రకటించిందని ఆయన చెప్పాడు.

పంపిణీ సంస్థలకు ఏవిధంగా సహాయం చేయాలన్న విషయం ఇంకా నిర్ణయం తీసుకొనవలసి వుందని ఆయన అన్నాడు.

థియేటర్ల రక్షణ వ్యవహారాలు చూసేందుకు ప్రత్యేక పోలీసుస్టేషను వుండాలని కొందరుసూచించారని శ్రీరాజు చెప్పాడు.

థియేటర్లవారు కాంప్రహెన్సివ్‌ఇన్సూరెన్సు చేసుకోవలసిన అవసరంవున్నదని ఆయన అభిప్రాయపడ్డాడు.

రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ వై రామచంద్రరావు,-ఎఫ్.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఇ.గుప్తా రావుకూడా పాల్గొన్నారు.

పి.ఎల్.ఒ. కార్యాలయాలకు దౌత్య కార్యాలయ హోదా

అమన్, జనవరి 11 :

తమ దేశంలో ఉన్న పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్ (పి.ఎల్.ఒ) కార్యాలయాలకు ప్రతిపత్తి కల్పిస్తున్నట్లు జోర్డాన్, చైనా,క్వటార్‌లు శుక్రవారం ప్రకటించాయి. శాంతియుత విధానాల ద్వారా పాలస్తీనా స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటుచేసేందుకు అయన ప్రయత్నిస్తున్న ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిపాయి.

కేరళకు బియ్యం

త్రివేండ్రం, జనవరి 11 :

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె. నాయనార్ అభ్యర్థన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 40వేల టన్నుల బియ్యం కొని ఎగుమతి చేయడానికి అనుమతినిచ్చింది. చౌకధరల దుకాణాల ద్వారా ఈ బియ్యాన్ని రాష్ట్రంలో పంపిణీ చేస్తారు.

ఈ విషయాన్ని ఆహార శాఖా మంత్రి శ్రీ ఇ. చంద్రశేఖరన్ నాయర్ విలేకరుల సమయంలో సోమవారం అసెంబ్లీలో చెప్పారు.

ఉరిశిక్షే నయం!

న్యూఢిల్లీ, జనవరి 11 : ఆదివారం దేవీలాలబయట్టబడిన ఆ వివేక శక్తుల [illegible] ద్వారా కంటే తిరిగియుంటుందా [illegible] చింది.

[illegible]

1953 బ్రిటిష్ రాయబారి [illegible] ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

[illegible] ప్రోయదంద్వారాను, రాళ్ళతో కొట్టడం ద్వారాను ఎక్కువమంది [illegible] లోయలందుగ్రాను మరణశిక్ష పడించే పద్ధతులకంటే కూడా ఈ తీర్పులనేవి ఉత్తమమైన మార్గాలు [illegible]

నవ చలన చిత్ర వార పత్రిక

సినిమారంజని

తాజా సంచికలో ....!

* ప్రజాసేవకే అంకితం అయిన ఏ ముఖ్యమంత్రిని పదవి నుంచి దించడానికి ప్రయత్నించే దుష్టశక్తులపై ఏ.సి.బి. ఆఫీసర్ పోరాటం!!
ఎదురాతి ఫీసర్.... ఎదురా కథ!!
– వెంటనే తాజా సినిమారంజని కొని చదవండి!!

ముఖచిత్ర సుందరి
– నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న గోల్డ్‌స్టార్ విజయశాంతి

(★) నూతన సంవత్సరంలో మీ అభిమాన హీరోల పరుగో.... పరుగు!!
– ఏ మా పరుగుపందెం!!
(★) సెక్సీ తారలపై సెక్స్‌దాంబ్ చెప్పిన సెక్స్ భాగవతం!!
(★) రాజకీయాలలో దిగి చేతులు కాల్చుకున్న 'టాప్‌స్టార్'?
(★) మంగళసూత్రంలో వైర్‌లెస్ సెట్!!
– ఈ రహస్యం తెలుసుకోవాలంటే వెంటనే 'చివరిపేజీ' చదవండి!!

– మధ్య పేజీ మనోరంజని
'స్పెట్ రౌడీ' సుప్రీంతో మీనవేతి

– అట్ట చివర అందాలు
యమపాశంలో 'రాజశేఖర్ – దీపిక'

2 పేజీల కలర్ పోస్టర్ ఉచితంగానే!

మీ కంటికి విందు! మనసుకు పసందు!!

– ఇంకా మిర్చి, మసాల, జి.పి.జి. కుర్రు, మూడుముచ్చట్లు, తారాబలం, సినిమా చార్మినార్, [illegible] యింకా చెప్పేవో గరంగరం వార్తలు.

సినిమారంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం!!



మెజీషియన్ బి. వి పట్టాభిరామ్ రచించిన మేజిక్ పరాపున్ పుస్తకాన్ని రామకృష్ణ మఠంలో స్వామి రంగనాథానంద ఆవిష్కరిస్తున్న చిత్రం.

అకాలీ అల్లకల్లోలం అలాగే వుంది

చండీఘర్, జనవరి 11:

పంజాబ్‌లో అంతర్గత కల్లోలాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. యునైటెడ్ అకాలీదళ్, అకాలీదళ్ లోంగోవాల్ వర్గాలను సమైక్య పరచాలని చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావడంలేదు. సిక్కు మతంలో తిరిగి ప్రవేశించిన సంత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలా ఈ ఐక్యతకు మరింత కృషి చేసే అవకాశం ఉంది.

ఈ మధ్య జరిగిన జిల్లా జితేదార్ల సమావేశంలో అకాలీదళ్ అధ్యక్ష స్థానానికి శ్రీ బర్నాలా చేసిన రాజీనామాను ఏకగ్రీవంగా తిరస్కరించారు.

జితేదార్లు ఈ విధంగా చేయడం మాజీ ఆర్థిక మంత్రి శ్రీ బల్వంత్ సింగ్‌కు కాని, శ్రీ గురుచరణ్ సింగ్‌తో స్నేహ మర్యాదలు పాటించడం కాని ఏ మాత్రం అంగీకారంకాదు. ఇది పార్టీ రాజ్యాంగం ప్రకారం ఏ మాత్రం ఆమోదయోగ్యమైన చర్య కాదంటూ మరోవర్గపు మంత్రులు తమ రాజీనామాను తిరస్కరించడాన్ని చాలెంజ్ చేశారు. అకల్‌తక్త్ ముందు శ్రీ బర్నాలా హాజరైన తరువాత ఇంక రాజీనామాను ఆమోదించక చేసేదేముందక్షి వారు ప్రశ్నిస్తున్నారు.

ఈ రెండువర్గాల మధ్య సాగుతున్న పోరాటం శుక్రవారం తీవ్రస్థాయికి చేరుకొంది.

పాటియాలా జిల్లాలో శ్రీ బర్నాలా మద్దతుదారులు శ్రీ అమర్‌సింగ్‌వాలాని అనే జిల్లా అధ్యక్షున్ని ఆస్థానం నుండి తొలగించారు. శ్రీఅమర్ ప్రత్యర్థివర్గమైన బల్వంత్ సింగ్ వర్గానికి చెందినవారు కావడం ప్రధానకారణం. జలంధర్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీ కులదీప్ సింగ్ భాటియాను ఆ స్థానం నుండి తొలగించి శ్రీ బల్వంత్ మద్దతు దారుడైన శ్రీ జగదీష్ సింగ్‌ను అధ్యక్ష స్థానంలో కూర్చోపెట్టారు. ఇంకా అనేక జిల్లాలలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

పరిస్థితి ఇదే విధంగా ఉంటే చీలిక తప్పదని శ్రీ బల్వంత్‌సింగ్ హెచ్చరించారు. మరో చీలికవస్తే మాజీ ముఖ్యమంత్రిశ్రీబర్నాలాబలంసన్నగిల్లుతుంది. తప్ప, శ్రీ బల్వంత్‌సింగ్‌ను ప్రటోజనం ఉండదు.

శ్రీ తల్వండీ తనకు అకాలీదళ్ అధ్యక్ష స్థానం కావాలని పట్టుబడుతున్నారు. అయితే దీనిని శ్రీ బర్నాలా అంగీకరించే స్థితిలో లేరు.

5గురు సభ్యుల సబ్‌కమిటీ ఏర్పాటును ముందు అంగీకరించిన శ్రీ తల్వండీ, ఇపుడు దానిని తిరస్కరిస్తున్నారు. శ్రీ అమ్రిందర్‌సింగ్ కూడాయీప్రతిపాదనను శ్రీ తల్వండీతో చర్చలు జరిపిన అనంతరం తిరస్కరించారు.

దీనిని ఏ రూపంలో చేసినట్లయితే శ్రీ దాదా జోగిందర్ సింగ్ వర్గానికి కూడా దీనిలో స్థానం కల్పించాలని కోరుతున్నారు.

బీడీ కార్మికుల సంక్షేమ పథకాలు

మంగళూరు, జనవరి 11:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాల ప్రయోజనాలను చాలా మంది బీడీ కార్మికులు వాటి గురించి తెలుసుకొనందున వినియోగించుకోలేకపోతున్నారనీ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ జనార్దన పూజారి తమ విచారం వ్యక్తం చేశారు. బీడీ కార్మికుల సంక్షేమ చికిత్స శిబిరం ప్రారంభం చేస్తూ కార్మికులను వారి హక్కులు గురించి కైరవ్యవతులు గావించాల్సిన బాధ్యత కార్మిక శాఖ మేధావులు యాజమాన్యాలపై కలదన్నారు.

వచ్చే ఏడాది నుండి డక్కామసిన్ వస్త్రాల తయారీ

పూనా, జనవరి 11:

డక్కామస్లిన్ ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన వస్త్రం. దీనిని ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమీషన్ వచ్చే ఏడాది నుండి తయారు చేస్తుంది. అయితే మీటరు ఖరీదు రు 130దాకా ఉంటుంది. అప్పుడే 10వ0 మీటర్లకు ఆర్డర్లు వచ్చి పడ్డాయి. విదేశాలనుండి కూడా ఆర్డర్లు రావచ్చున అనుకుంటున్నారు. దీనివల్ల ఈనేతలో అనుభవం ఉన్న వారికి రోజుకు రు 25 నుండి 35 దాకాగిట్టుబాటవుతుంది.

వివేకానందుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11:

నెంట్ అన్స్ ఉమెన్స్ కాలేజి యవ్వన మేళా దుర్చర్యకు వ్యతిరేకంగా బంధవారంనాడు. భారతీయ జనతాపార్టి మహిళా మోర్చా విభాగం వారు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థినుల జీవితాలలో చెలగాటం ఆడిన ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలి''. ''స్త్రీలను అట బొమ్మలుగా మార్చే ఈ వ్యవస్థ నశించాలి''.

''విద్యార్థినుల జీవితాలలో వ్యాపారం చేసే విద్యా సంస్థలు నశించాలి' అంటూ మహిళలు నినాదాలు చేశారు.

పవిత్రమైన విద్యా సంస్థలలోకి సంఘ విద్రోహక శక్తుల్ని రప్పించి అమాయకులైన విద్యార్థినులపై అత్యాచారాలు చేయించిన ఆ కాలేజి ప్రిన్సిపాల్‌ను రద్దుగా శిక్షించాలని బి.జె.పి మహిళా మోర్చా డిమాండ్ చేసింది.

అంతకు ముందు బి.జె.పి నాయకులైన శ్రీ బి. బాల్‌రెడ్డి శ్రీ జి. కిషన్ రెడ్డి ఎమ్. నందరాజ్‌గౌడ్ జి. సుధాష్ శ్రీమతి భమంతకరెడ్డి శ్రీమతి రజిత శ్రీమతి ఇందిరా మొదలగు వారితో ఎంఎల్.ఎ క్వార్టర్స్ నుంచి ధర్నాగింపు ఆరంభం అయింది.

ప్రదర్శకులు నినాదాలు చేసుకుంటూ సచివాలయం వద్దకు సుమారు 12గం టలకు వచ్చారు. వారు వినతి పత్రాన్ని విద్యా శాఖ మంత్రికి యిచ్చారు.

యవ్వన మేళాకు నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11:

నెంట్ అన్స్ ఉమెన్స్ కాలేజి యవ్వన మేళా దుర్చర్యకు వ్యతిరేకంగా బంధవారంనాడు. భారతీయ జనతాపార్టి మహిళా మోర్చా విభాగం వారు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థినుల జీవితాలలో చెలగాటం ఆడిన ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలి''. ''స్త్రీలను అట బొమ్మలుగా మార్చే ఈ వ్యవస్థ నశించాలి''.

''విద్యార్థినుల జీవితాలలో వ్యాపారం చేసే విద్యా సంస్థలు నశించాలి' అంటూ మహిళలు నినాదాలు చేశారు.

పవిత్రమైన విద్యా సంస్థలలోకి సంఘ విద్రోహక శక్తుల్ని రప్పించి అమాయకులైన విద్యార్థినులపై అత్యాచారాలు చేయించిన ఆ కాలేజి ప్రిన్సిపాల్‌ను రద్దుగా శిక్షించాలని బి.జె.పి మహిళా మోర్చా డిమాండ్ చేసింది.

అంతకు ముందు బి.జె.పి నాయకులైన శ్రీ బి. బాల్‌రెడ్డి శ్రీ జి. కిషన్ రెడ్డి ఎమ్. నందరాజ్‌గౌడ్ జి. సుధాష్ శ్రీమతి భమంతకరెడ్డి శ్రీమతి రజిత శ్రీమతి ఇందిరా మొదలగు వారితో ఎంఎల్.ఎ క్వార్టర్స్ నుంచి ధర్నాగింపు ఆరంభం అయింది.

ప్రదర్శకులు నినాదాలు చేసుకుంటూ సచివాలయం వద్దకు సుమారు 12గం టలకు వచ్చారు. వారు వినతి పత్రాన్ని విద్యా శాఖ మంత్రికి యిచ్చారు.

వేగం పుంజుకొన్న ఎన్నికల ప్రచారం

మద్రాసు, జనవరి 11:

తమిళనాడులో శాసనసభ ఎన్నికల ప్రచారం వేగం పుంజుకొంది. ఒక్క కాంగ్రెస్ పార్టీ తప్ప అన్ని పక్షాలు లౌడ్‌స్పీకర్ల ద్వారా, బహిరంగ సభలు, పోస్టర్లు మొదలైన వాటి ద్వారా తమ ఎన్నికల ప్రచారం జరుపుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ వీడియో టేపు వంటి ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా ప్రచారం చేస్తోంది. పోస్టర్లు, జండాలు, బహిరంగ సభలు కాంగ్రెస్ పార్టీ చాలా తక్కువగా వినియోగిస్తోంది.

ప్రతిపక్షనాయకులైన శ్రీ కరుణానిధి, కుమారిజయలలితవంటివారు రాష్ట్రమంతటా పర్యటనజరిపి ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రశాఖాధ్యక్షుడు శ్రీ మూపనార్ ఒక్క బెంగళూరు జిల్లాలో మాత్రమే ఎన్నికల పర్యటన జరిపారు. అయితే పార్టీతరపున ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీఇప్పటికే చెంగల్పట్టు, విల్లుపురం, మధురై లలో మూడు బహిరంగ సభలలో ఉపన్యసించారు. మరొక్కసారి బహిరంగ సభలలో కూడా ఆయన ఉపన్యసించవచ్చని తెలుస్తోంది.

ప్రతిపక్ష కూటమి డి. ఎం. కె తరపున జాతీయ ప్రతిపక్ష నాయకులు శ్రీ మదురంతాపలే, శ్రీ జ్యోతిబసు బహిరంగ సభలలో పాల్గొన్నారు. వచ్చేవారం శ్రీ వి. పి. సింగ్ ప్రచారంలో పాల్గొంటారని భావిస్తున్నారు.

తప్పుడు ప్రచారాలకే ఆదీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11:

శ్రీ రంగా హత్యానంతరం విధ్వంసకాండకు పాల్పడిన కాంగ్రెస్‌నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికే నిన్న సత్యాగ్రహాలు చేశారని రాష్ట్ర పర్యాటకశాఖమంత్రి రా. అల్లాడి వెంటయ్య రాజకుమార్ విమర్శించారు.

మంగళవారంనాడు సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రాజకుమార్‌పై విమర్శచేశారు. చేసిన పాపాన్ని కప్పిపుచ్చుకొనే దోరణిలో కాంగ్రెస్ నాయకులు రేడియో, టెలివిజన్‌ల ద్వారా విస్తృత ప్రచారం పొందడానికే సత్యాగ్రహాలు చేశారని కూడా ఆయన విమర్శించారు.

విధ్వంసకాండ వెనుక ఎవరున్నారనే విషయం ప్రజలకు తెలుసునని, కొన్ని గ్రామాల ప్రజలు తమ తమ గ్రామ శివాలయాల్లోకి ఏ.సి.సి అధ్యక్షుడు శ్రీ ఎస్.జనార్దన్‌రెడ్డినీ, పార్లమెంట్ సభ్యుడు శ్రీ కె. ఎస్. రావుని అడుగు మోపనివ్వలేదని ఆయన చెప్పారు.

న్యాయ విచారణ కమీషన్ నియామకంలో శ్రీ అవుల సాంబశివరావు, శ్రీ చల్లా కొండయ్యల విషయంలో శ్రీ ముద్రగడ పద్మనాభం చేసిన వ్యాఖ్యపట్ల ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు.

తమిళనాడు ఎన్నికల్లో విజయం దైవాధీనం

(పైన పేజీ తరువాయి)

దాడ. డి.యం.కె పార్టికి సుశిక్షితులైన కార్యకర్తలున్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బగా పరిణమించేది. పాపనాశం ఈ నియోజక వర్గం ప్రకారమే తమిళగ మున్నేత్ర మున్నని పార్టీ అధ్యక్షుడు శ్రీ శివాజీగణేశన్ తెలియచ్యారు నుండి పోటీ చేస్తున్నారు.

అక్కడి పరిస్థితులు తన నియోజక వర్గంపై పడగలవన్న భయాందోళనలు శ్రీ మూపనార్ వ్యక్తం చేస్తున్నారు.

పాపనాశం ప్రక్క నియోజక వర్గమైన తిరువయ్యారు నుండి ప్రముఖ తమిళనటుడు,తమిళగమున్నేత్రమున్నని అధ్యక్షుడు శ్రీ శివాజీగణేశన్ పోటీ చేస్తున్నారు. దాదాపు శ్రీ గణేశన్ గెలుపు నిశ్చితమని తెలుస్తోంది. అధిక మెజారిటీకోసం కార్యకర్తలు కృషి చేస్తున్నారు. ఈయనకు ఈ నియోజక వర్గంలో 30వేలకుపైగా 'మెజారిటీ లభించగలదని అంచనా.

శ్రీ గణేశన్ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి స్వంతపార్టీ పెట్టారు. ఈ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు మూకుమ్మడిగా శ్రీ గణేశన్‌కు మద్దతునిస్తున్నట్లుతెలుస్తోంది. డి.ఎం.కె. పార్టీ శ్రీ దురాయి చంద్రశేఖరన్‌ను అభ్యర్థిగా (శ్రీ గణేశన్‌కు పోటీ పెట్టింది. అయితే అది నామమాత్రమైన పోటీ అని తెలుస్తోంది. జయలలితవర్గం తంజావూరుజిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ ఎ.జి. సుబయ్యన్ పోటీచేస్తున్నారు.

ఈ నియోజకవర్గం నుంచి 1977ఎన్నికల్లో డి.యం.కె 1980, 1984లో ఏఐఎడియంకెం అభ్యర్థులు గెలుపొందారు. శ్రీ గణేశన్ గెలుపు దాదాపు ఖాయమైనట్లే.

డి.యం.కె అభ్యర్థులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ముత్తల్ కరుణానిధి [illegible] నగరంలోని హార్బర్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. శ్రీ కరుణానిధి గెలుపు గురించి రాజకీయ పరిశీలకుల భావన.

ఎఐఎడియంకె ఒకవర్గంనాయకురాలు శ్రీమతి జానకి రామచంద్రన్ మధురై జిల్లా అండిపట్టి నుండి పోటీ చేస్తున్నారు. శ్రీ ఎం. జి. ఆర్. నియోజక వర్గం నుండి సాధారణంగా పోటీచేసి అధిక మెజారిటీతో గెలుపొందుతూ వచ్చారు. 1984 అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీ ఎం.జి.ఆర్ దాదాపు 34 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. డి.ఎం.కె. జయలలిత వర్గం, కాంగ్రెస్ అభ్యర్థులు రంగంలో ఉన్నా శ్రీమతి జానకి గెలుపుకు ఢోకా లేదని అంచనా. పూర్తి గ్రామీణ ప్రాంతమైన అండిపట్టి ప్రజలకు ఎం.జి.ఆర్ పట్ల ఎనలేని ఆదరణ గలదు.

శివకాశి నుండి పోటీ చేస్తున్న ప్రముఖ సినీ నటి కుమారి శ్రీదేవి తండ్రి శ్రీ కె. అయ్యప్పన్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మొట్ట మొదట కాంగ్రెస్ పార్టీ కుమారి శ్రీదేవిని అభ్యర్థిగా నిలపాలని యోచించింది. అందుకు ఆమె నిరాకరించిన కారణాన ఆమె తండ్రికి శివకాశి సీటును కేటాయించారు. తండ్రి కూతురైన శ్రీదేవి కాంగ్రెస్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుందని అంచనా చేసుకొన్న కాంగ్రెస్ పెద్దల ఆశలు అడియాశలయినట్టే. ఆమె జనవరి 15 నుండి ఒక్క శివకాశిలోనే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తానని ప్రకటించింది.

కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి భారీ బాధ్యత వహించవలసింది శ్రీ రాజీవ్ గాంధీయే ఇప్పటికే 9 పర్యాయాలు శ్రీ గాంధీ తమిళనాడులో పర్యటించారు. మరో రెండు దఫాలు పర్యటిస్తారని కాంగ్రెస్ పెద్దలు తెలియజేస్తున్నారు.

ప్రముఖ తమిళ, తెలుగు, కన్నడ, నటి కుమారి ఎం.జి.ఆర్. రాధిక డి.ఎం.కె. తరపున జనవరి ఒకటినుండి ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 60 నియోజక వర్గాలకు పైగా ఆమె పర్యటించింది.

జానకీవర్గం తరపున ప్రచారం చేయడానికు సినీనటులు శ్రీ రాజేష్, గుండు కళ్యాణం, విజయకుమారి, బబితబ్రచారయుద్ధంలో పాల్గొంటున్నారు. శ్రీ శివాజీగణేశన్ తరపున మేజర్ సుందరరాజన్. శ్రీ వి.కె. రామస్వామి పాల్గొంటున్నారు.

ముఖ్యంగా జయలలిత పోటీచేస్తున్న బోడినాయకన్ నియోజకవర్గంలో ప్రచారం జోరాస్థాయికి చేరింది. జానకి రామచంద్రన్ గ్రూపుకు చెందిన ప్రముఖ సినీనటి కుమారి దెన్నిరాజై నిన్నటి తరపున ప్రచారం ఉధృతంగా చేస్తున్నారు. ఆనియోజకవర్గంలోదబ్బును నీళ్ళలా ఖర్చుచేస్తున్నారు.

యం.జి.ఆర్.తో కుమారి నిర్మల నటించిన సినిమాల వీడియో ప్రదర్శన చోరుడోడుగా సాగుతోంది. జయలలిత వర్గంవారు అమె యంజిఆర్‌తో నటించిన వీడియోప్రదర్శన చేస్తే, జానకీ వర్గంవారు కు॥ నిర్మల యంజిఆర్‌తో నటించిన సినిమా ప్రదర్శన చేస్తున్నారు. స్థానిక ఓటర్లకు మాత్రం ఉచిత సినిమా ప్రదర్శన జరుగుతోంది.

డి యం కె పార్టీ తరపున ఇప్పటికే జనతాదళ్ నాయకులు శ్రీమధుదండావతే దాసు,సుబ్రమణ్యస్వామి, శ్రీ వి.పి.సింగ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్టీరామారావు ఈనెల 14న ప్రచార కార్యక్రమంలోపాల్గొంటారు. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ యస్.ఆర్ బొమ్మై ఇప్పటికే ఒక దఫా ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్నారు.

సి పి యం తరపున పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు కేరళ ముఖ్యమంత్రి శ్రీఇ.కె.నాయనార్ ఎన్నికల పర్యటనలో పాల్గొన్నారు.

డియంకెపార్టీకి తమిళనాడురాష్ట్రానికి చేయవలో ఉన్న కేరళ, కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నుండి కార్యకర్తలు ప్రచార నిర్వహణకు వందలాది మంది కార్యకర్తలు ఎన్నికలకు ఒక వారంముందువెళ్ళగలరని మిత్రపక్షాలవారు తెలియజేస్తున్నారు.

ఉ. 7–00 ఉదయంప్రసారాలు
9.00 పెరిస్కూల్ శరీర దాడుర్యం గురించటాలు
మ. 12.45,4.00 ఉన్నత విద్యా కార్యక్రమాలు
సా. 6.00 విశాఖదర్శిని
6.30 కుటుంబసంక్షేమం
6.45 వ్యవసాయదాడుల కార్యక్రమం
7.00 సీరియల్
7.30 వార్తలు
7.45 ఉద్యోగవార్తలు
7.55 చిత్రహారి

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 మీర్జాగాలిబ్-సీరియల్
9.30 అంప్లంరోవార్తలు
9.50 చోరిదమర్-సీరియల్
10.20 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం–విశేషక
10.50 స్వామివివేకానంద
11-10 రచనమ్మేళన్

అద్దెకు కావలెను

ఒక పత్రికా కార్యాలయానికి జంటనగరాల్లో 10 నుండి 15 వేల చదరపు గజాల విస్తీర్ణం గల భవనం అద్దెకు కావలెను. వివరాలతో వ్రాయండి బాక్స్ నెం.74. C/oఆంధ్రపత్రిక, దోమల్‌గూడ, హైదరాబాద్–500029

నేడే బ్రహ్మాండమైన విడుదల!

మీకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొప్పు పెట్టి కామెడీ చిత్రం



"బాటమ్స్ అప్"

స్కైలైన్ 70mm హైదరాబాద్ 2.00 4.00 7.00 10.00
లాండా 70mm ఏ/సి సికింద్రాబాద్ 2.00 4.00 7.00 10.00

అడ్వాన్సు బుకింగ్‌కై రద్దీవిపరీతంగా వుంది. ఉ. 11 గం. నుండి సా. 4. గం. వరకు నిర్విరామంగా గలదు. సినిమాచెందకుండుటకై మీ సీట్లు ముందుగా రిజర్వు చేసుకోండి. – పద్మాలయా ఫిల్మ్స్ డివిజన్ రిలీజ్

కొప్పు సంక్రాంతి కానుక

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటలతో

చిత్రం ప్రారంభం నుండి చూడండి. ముగింపును ఎవ్వరికి చెప్పకండి ''అభినందన & మార్జన'' చిత్రాల నటుడు ''కార్తిక్'' నటించిన



ఆదివారం నరకు రోజూ 4 ఆటలు

తారకరామ ఏ/సి 11.30 2.15 6.15 9.15
రాజేశ్వర్ ఏ/సి 11.00 2.30 6.00 9.00
శ్రీకృష్ణచిత్రమందిర్ ఉప్పల్ రోజు 3 ఆటలు 2.45 6.45 9.45
ఓడియన్ 70mm ఏ/సి రోజు ఉ. 11గం.కు
అమరావతి70mm రోజు ఉ. 11.30గం.కు
16వ తేదీ నుండి రాఘవేంద్ర70mm మల్కాజ్‌గిరి రోజు ఉ. 11.30గం.కు

– వైభవం: సుహాసిని ఎంటర్‌ప్రైజెస్ పరిజ్ఞ ప్రా॥ శివ పార్వతి ఫిల్మ్స్, ఫోన్ నెం. 834576 సి.సి.

పద్మాలయా వారి సంక్రాంతి కానుక

ఈ నెల 14వ తేదీ బ్రహ్మాండమైన విడుదల

నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, సూపర్ స్టార్ కృష్ణ చాలా కాలం తరువాత కలిసి నటించిన సెన్సేషనల్ చిత్రం.



శని, ఆది వారములలో రోజూ 4 ఆటలు

ఓడియన్ 70mm అరోటిని X రోడ్స్ 11.00 2.00 6.00 9.00
అంజలి (సికింద్రాబాద్) 11.00 2.00
అప్సర (లాలాపేట్) 5.45 8.45
షా థియేటర్ (మోండా.ఎం.టి రోడ్) 11.00 2.00 6.00 8.45
విమల్ 70mm (బాలానగర్) 11.00
అమరావతి70mm (లకడికాపూల్) 2.00 6.00
ద్వారకామయి (మల్కాజ్‌గిరి) 8.45
శీష్‌మహల్ (అమీర్‌పేట) 12.00 3.00
వెంకటాద్రి70mm (దిల్‌సుఖ్‌నగర్) 6.45 9.30
రామ్ థియేటర్ (లాలాపేట) 11.45 2.45 6.30 9.30
శ్రీనివాస70ఎంఎం (ఉప్పల్) 12.00 3.00
ప్రతాప్‌టాకీస్ (లంగర్‌హౌస్) 6.45 9.30
శ్రీనివాసా (రామచంద్రాపురం) 12.15 3.15 7.00 10.00
మహేశ్వరీ70mm కాచిగూడ రోజూ 11.30 ఒక ఆట మాత్రమే
16–1–89 నుండి ప్రశాంత్ సికింద్రాబాద్ రోజూ 11.30 ఒక ఆట మాత్రమే
కుమార్ 70mm (కాచిగూడ) రోజూ 1.00 గంటకు

నీతారామ విజయ కిన్నెరసాని శ్రీనివాస శ్రీనివాస (వరంగల్) (హన్మకొండ) (ఖమ్మం) (ఖమ్మం) (కరీంనగర్)

అడ్వాన్సు బుకింగ్: ఓడియన్70ఎంఎం ఉ. 11 నుండి మ. 1 గం. వరకు సాయంత్రం 4 నుండి 5 గం. వరకు గలదు.

–వైభవం: పద్మాలయా ఫిల్మ్స్ డివిజన్ రిలీజ్

రేపే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

గమనిక: మొదటి వారం అన్ని థియేటర్లలో ప్రతిరోజూ 4ఆటలు మరియు



సంధ్య70mm ఏ/సి ప్రతిరోజూ 4 ఆటలు

యామగిరి70mm సంతోషినగర్ 10–30 1–30 5–30 8–30
రామచంద్ర ఏ/సి మల్కాజ్‌గిరి 5–30 8–30
మనోహర్ ఏ/సి సికింద్రాబాద్ 10.30 1.30 5.30 8.30
కోణార్క్70mmఏ/సి. దిల్‌సుఖ్‌నగర్ 11–15 2–15 6–15 9–15
ఆరాధన ఏ/సి తార్నాక 6–15 9–15
మీరాడిలక్స్ ఏ/సి హైదరాబాద్ 6–15 9–15
మేనక ఏ/సి లాల్‌దర్వాజ 11.00 2.15 6.00 9.00
శోభన ఏ/సి బాలానగర్ 11.30 2.15 6.00 9.00
శ్రీరమణ ఏ/సి అంబర్‌పేట 11.45 3.00
సపరంగ్ ఏ/సి హైదరాబాద్ 6.45 9.45
సుష్మ ఏ/సి వనస్థలిపురం 12.00 3.00
శ్రీదేవి ఏ/సి లింగంపల్లి 7.00 10.00
సత్యం70mm ఏ/సి అమీర్‌పేట 12.00 3.00 7.00 10.00
రామకృష్ణ70mm ఏ/సి హైదరాబాద్ (రోజూ ఉ. 11.00 గంటలకు)
సటరాజ్ 70mm ఏ/సి సికింద్రాబాద్ (రోజూ ఉ. 11.00 గంటలకు)
16–1–89 సోమవారం నుండి తారకరామా ఏ/సి హైదరాబాద్ (రోజూ ఉ. 11.00 గంటలకు)
జ్యోతి ఏ/సి రామచంద్రాపురం
రామయ్య చిత్రమందిర్ ఏ/సి వరంగల్
రాధిక ఏ/సి వరంగల్
శ్రీదేవి ఏ/సి హనుమకొండ
అశోక్ ఏ/సి హనుమకొండ
వినోదాడీలక్స్ ఏ/సి ఖమ్మం
సత్యం70mm ఖమ్మం
లలితమహల్ ఏ/సి నిజామాబాద్
సటరాజ్ నిజామాబాద్

అడ్వాన్సు బుకింగ్: టికెట్లుండి సంధ్య 70mm ఏ/సి. శ్రీదేవి ఏ/సి, మేనక, సుష్మ, సపరంగ్ మరియు ఆరాధన థియేటర్లలో ఉ. 11గంటల నుండి సా. 1.00 గంట వరకు సా. 4.00 నుండి 5.00గంటల వరకు గలదు.

–శ్రీ వెంకటకృష్ణ